

స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో జరగకపోతే 16వ ఆర్థిక సంఘం ద్వారా రావాల్సిన రూ.12,500 కోట్ల నిధులు కోల్పోయే ప్రమాదం ఉంది. అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ కుట్రలు, దాడులకు పాల్పడుతూ సుప్రీంకోర్టు తీర్పుపై తప్పుడు ప్రచారం చేస్తోంది.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**


మంగళవారం 27.10.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 186 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00




# తుఫానుపై డేగకన్ను



**అమరావతి, అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్):** బంగాళాఖాతంలో ఏర్పడిన ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. క్యాంపు కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో సీఎం వర్చువల్‌గా సమీక్షించారు. చీజుణఖ తీవ్ర తుఫానుగా మారి ఇది రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం హెచ్చరికల రీత్యా ఆయా తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ నెల 28వ తేదీన ఆర్నబ్ తీవ్ర తుఫాను బాపట్ల-విశాఖ మధ్య యానాం వద్ద తీరాన్ని దాటే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తుఫాను కారణంగా నేటి మధ్యాహ్నం నుంచి శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లా వరకూ వివిధ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలకు ఆస్కారం ఉందని తెలిపారు. అలాగే తీరప్రాంతాల వెంబడి బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని సీఎంకు తెలియచేశారు. తుఫాను ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర జిల్లాలు, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పలనాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఈ నెల 28,29 తేదీల్లో భారీ వర్షాలు, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. అర్నబ్ తుఫాన్ విషయంలో రాష్ట్రం తీసుకుంటున్న ముందస్తు చర్యలను ఎప్పటికప్పుడు కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**షెల్టర్లకు లోతట్టు ప్రాంతాల ప్రజలు :** తుఫాను ప్రభావం నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ముంపు ప్రాంతాల్లోని ప్రజలను తుఫాను షెల్టర్లకు తరలించాలని సీఎం నిర్ద?శించారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలు, శిశువులకు తొలి ప్రాధాన్యతనిచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 4,711 మంది గర్భిణీలను ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు, ఆస్పత్రులకు తరలించే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రభావిత జిల్లాల్లోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య బృందాలను, అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో 7 ఎన్డీఆర్ఎఫ్ 8 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను 11 ప్రభావిత జిల్లాల్లో మోహరించాలని సీఎం సూచించారు.

ఎన్టీఆర్, విశాఖపట్నం జిల్లాల్లో అదనపు బలగాలను రిజర్వ్‌లో ఉంచాన్నారు. మెరైన్ పోలీసులతో పాటు నౌకాదళంతోపాటు కోస్టుగార్డుల సేవలను ఈ తుఫాన్ సహాయక చర్యల్లో వినియోగించుకునేలా చూడాలని సీఎం నిర్దేశించారు.

మిగతా 2లో...

- ఆర్నబ్‌పై గంటగంటకూ సీఎం సమీక్ష
- నేడు, రేపు పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- ప్రాణ, ఆస్తి నష్టం నివారణకు పకడ్బందీ చర్యలు
- ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- ప్రతి నాలుగు గంటలకూ తుఫాను హెచ్చరికలు

## వైద్య పరిశోధనల్లో విశ్వగుర్తింపు సాధించాలి



- ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ రూబీ జూబ్లీ వేడుకల్లో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్
- ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీకి 40 ఏళ్లు
- ఘనంగా రూబీ జూబ్లీ వేడుకలు

**విజయవాడ, అక్టోబర్ (జర్నలిస్ట్ ఫైల్):** డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం నాలుగు దశాబ్దాల ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా రూబీ జూబ్లీ వేడుకలు విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరై విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనలో విద్య, వైద్య రంగాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామస్థాయి వరకు అభివృద్ధి ఫలాలు అందినప్పుడే వికసిత్ భారత్ లక్ష్యం సార్థకమవుతుందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో వైద్య విద్యకు విస్తృత అవకాశాలు ఏర్పడ్డాయని, గత 12 ఏళ్లలో వైద్య

మిగతా 2లో...



## త్వరలో సదరం స్లాటు బుకింగ్ ప్రారంభం

- 40వేల మందికి అవకాశం
- ఎన్నికల సంఘం నుంచి ప్రత్యేక అనుమతి
- దివ్యాంగులకు అనుకూలంగా బుకింగ్ విధానంలో 4 కీలక మార్పులు!
- ఏపీ సేవా సిటిజన్ పోర్టల్ ద్వారా కూడా నమోదుకు అవకాశం!

8 లో

## అర్నబ్ తుపాను.. పలు రైళ్లు రద్దు



2లో

## విశాఖకు విశ్వఖ్యాతి



టెక్నాలజీ హబ్‌గా.. పర్యాటక స్వర్గధామంగా అభివృద్ధి

### ప్రకృతి అందాలకు భంగం కలగకుండా ప్రగతి: లోకేశ్



**విశాఖపట్నం, అక్టోబర్ 26 (జర్నలిస్ట్ ఫైల్):** ప్రకృతి అందాలు, ఆధునిక సాంకేతికతకు సమ ప్రాధాన్యం ఇస్తూ విశాఖపట్నాన్ని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గంగవరం బీచ్ అందాలను ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ప్రపంచానికి పరిచయం చేయడంపై స్పందించిన లోకేశ్, విశాఖ ప్రత్యేకతను చాటినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

కొండలు సముద్రాన్ని తాకే తీరం, ఎత్తైన రాతి కొండచరియలు, సహజ సౌందర్యంతో పాటు వేగంగా విస్తరిస్తున్న టెక్నాలజీ రంగం విశాఖకు ఉన్న ప్రత్యేక బలాలని లోకేశ్ పేర్కొన్నారు. ప్రకృతి అందాలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రపంచ స్థాయి సాంకేతిక పరిశ్రమలు, ఆధునిక మౌలిక వసతులు అభివృద్ధి చెందేలా నగరాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ దృష్టికోణమని వెల్లడించారు. ప్రకృతి, ప్రగతి కలిసి ముందుకు సాగే నగరంగా విశాఖను అభివృద్ధి చేస్తామని తెలిపారు.

తూర్పు తీరానికి శాన్‌ఫ్రాన్సిస్కోగా విశాఖను నిలబెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని లోకేశ్ పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి టెక్నాలజీ సంస్థలు,

మిగతా 2లో...

## తుఫానుపై అప్రమత్తంగా ఉండాలి



- లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా చర్యలు
- అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ ఆదేశాలు

2 లో

**అమరావతి, అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్):** ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ఆదేశించారు.

## ఏపీ విద్యుత్ రంగానికి మహా ప్రాజెక్టు

- కేంద్రం నుంచి రూ.27,370 కోట్ల కారిడార్‌కు పచ్చజెండా
- పరిశ్రమలు, పోర్టులకు మెరుగైన విద్యుత్ సరఫరాకు దోహదం

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చేపట్టనున్న భారీ విద్యుత్ ప్రసార ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ. 27,370 కోట్ల అంచనా వ్యయంతో గ్రీన్ ఎనర్జీ కారిడార్-3 (ఫేజ్-ఈఈఈ) కింద ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ విద్యుత్‌ను సమర్థవంతంగా గ్రిడ్‌కు అనుసంధానించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.

మిగతా 2లో...



## తుపాను బాధితులకు 'మనమిత్ర'

- వాట్సాప్‌తో సమస్యలు అధికారుల దృష్టికి
- 9552300009కు 'హాయ్' పంపితే చాలు
- ఫొటోలతో సహా సమస్యల నమోదు
- త్వరిత పరిష్కారానికి ఆర్టీజీఎస్ చర్యలు

2 లో



## తిరుపతికి ప్రధాని మోదీ

- తిరుపతిలో డీజీపీల జాతీయ సదస్సు
- డిసెంబరు 4 నుంచి 6 వరకు మూడు రోజులపాటు సమావేశాలు
- ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు
- ఏర్పాట్లపై సీఎస్ సాయిప్రసాద్ సమీక్ష



**అమరావతి,అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్):** డిశంబరు 4నుండి 6వతేదీ వరకు తిరుపతిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ లో డిజిపిలు,ఐజిపిల జాతీయ స్థాయి సమావేశం జరగనుంది. ఈసమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడి,కేంద్ర హోం మంత్రి అమిత్ షా తదితరులు హాజరు కానున్నారు. ఇందుకు సంబంధించి సోమవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ఇంటర్ డిపార్టుమెంటల్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈమూడు రోజుల కాన్ఫరెన్సుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంబంధిత శాఖల కార్యదర్శులు ఇతర అధికారులు ఇప్పటి నుండే ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి,కేంద్ర హోం మంత్రి అమిత్ షా,వివిధ రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన డిజిపిలు,ఐజిపిలు సహా 200 మందికి పైగా ఐపిఎస్ అధికారులు,200 మంది వరకూ ఐబి అధికారులు,స్టేట్ అండ్ సెంట్రల్ ఫోర్సెర్సెస్ అధికారులు,ఎన్ఎస్ఏ,కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గోనున్నారని సిఎస్ పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడి మొదటి రెండు రోజులు ఈసమావేశాల్లో పాల్గొనే అవకాశం

మిగతా 2లో...

# తుఫానుపై డేగకన్ను



(మొదటి పేజీ తరువాయి)

సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులందరినీ సురక్షితంగా తీరప్రాంతానికి తిరిగి రప్పించామని అధికారులు వివరించారు. మొత్తం 30,043 పడవలు సురక్షితంగా హార్బర్‌లకు చేరుకున్నాయని తెలిపారు. తుఫాను బలహీన పడి సముద్రంలో సాధారణ పరిస్థితులు నెలకొనేంత వరకూ మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు.

పంటనష్టం వాటిల్లకుండా చర్యలు : కోసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు చేర్చేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖను ముఖ్యమంత్రి నిర్దేశించారు. దాదాపు 1.82 లక్షల హెక్టార్లలోని ఉద్యాన పంటలకు ముప్పు పొంచివున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రేషన్ దుకాణాల్లోనూ సరకులు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం వచ్చిన చోట తక్షణమే పునరుద్ధరించేలా చూడాలని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు తుపాను గమనాన్ని అంచనా వేస్తూ ప్రతీ నాలుగు గంటలకూ ప్రజలకు హెచ్చరికతో కూడిన బులెటిన్ జారీ చేయాలని దిశానిర్దేశం చేశారు. గతంలో వచ్చిన తుఫాన్ల సమాచారాన్ని విశ్లేషిస్తూ రైతులకు, ప్రజలను ఎప్పటికప్పుడు హెచ్చరించాలని సూచించారు. అలాగే ఆర్నబ్ తుఫాను కారణంగా వివిధ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మొత్తం 22 రిజర్వాయర్ల పరిధిలో వరద ప్రవాహాలు వస్తాయని అధికారులు అంచనా వేశారు. ఈ ప్రవాహాలతో 10-12 టీఎంసీల మేర నీటిని నిల్వ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తాండవ, రైవాడ, యేలేరు, తమ్మిలేరు, ఎర్రకాలువ, తాడిపూడి రిజర్వాయర్లకు పూర్తి స్థాయిలో నీటి నిల్వలు వచ్చే అవకాశం ఉందని సీఎం అన్నారు. వాగులు, వంకలు, కాలువల ప్రవాహాలకు అడ్డంకి లేకుండా చూడాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా తుఫాను ప్రభావంపై దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరించాలని సీఎం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇక తుఫాన్ ప్రభావం ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందో చూసి... ఆ మేరకు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాలని సీఎం సూచించారు. ప్రతి తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి గంట గంటకూ అధికారుల నుంచి సమాచారాన్ని తీసుకుంటున్నారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, ఆర్టీజీఎస్, విపత్తు నిర్వహణ సహా వివిధ శాఖల అధికారులు, మంత్రి రామానాయుడు వర్చువల్‌గా హాజరయ్యారు.

# విశాఖకు విశ్వఖ్యాతి

(మొదటి పేజీ తరువాయి)

డేటా సెంటర్లు, ఏఐ మౌలిక వసతులు విశాఖ వైపు దృష్టి సారిస్తున్న నేపథ్యంలో నగరంలోని పర్యాటక, సహజ వనరులను కూడా సమాంతరంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతే విశాఖ భవిష్యత్ ప్రగతికి పునాది అవుతుందని తెలిపారు.

**గంగవరం అందాలకు ఆనంద్ మహీంద్రా ఫిదా**: విశాఖపట్నం సమీపంలోని గంగవరం బీచ్ ప్రకృతి అందాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఆకర్షితులయ్యారు. గంగవరం బీచ్ దృశ్యాలను ప్రస్తావిస్తూ ఆయన 'ఎక్స్' వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎక్కువగా చర్చించుకునే తీరప్రాంత పర్యాటక ప్రదేశాల్లో గంగవరం ఎందుకు లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గంగవరం బీచ్ సాధారణంగా కనిపించే కొబ్బరి చెట్లు, పచ్చదనం నిండిన తీరప్రాంతాలకు భిన్నంగా ఉంటుందని ఆనంద్ మహీంద్రా పేర్కొన్నారు. ఎత్తైన రాతి కొండలు, ప్రత్యేకమైన సహజ నిర్మాణం ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సేదతీరడంతో పాటు ఆత్మపరిశీలనకు కూడా ఈ ప్రాంతం అనువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని టెక్ దిగ్గజాలు భారీ డేటా సెంటర్లు, ఏఐ మౌలిక వసతుల కోసం విశాఖ వైపు చూస్తున్న సమయంలోనే ప్రకృతి కూడా లక్షల ఏళ్ల క్రితమే ఇక్కడ తనదైన నిర్మాణాన్ని ప్రారంభించినట్లుగా అనిపిస్తోందని ఆనంద్ మహీంద్రా వ్యాఖ్యానించారు. విశాఖపట్నం ప్రధాన టెక్ హబ్‌గా ఎదుగుతున్నట్టే, అద్భుతమైన తీరప్రాంత పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చెందే సామర్థ్యం నగరానికి ఉందని పేర్కొన్నారు. ఆనంద్ మహీంద్రా చేసిన పోస్టుకు మంత్రి లోకేశ్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ గంగవరం బీచ్ సహా విశాఖ సహజ అందాలను ప్రపంచానికి పరిచయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వ్యాఖ్యలపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ విశాఖ సహజ సౌందర్యాన్ని ప్రశంసించారు.

## పోస్టల్ బ్యాలెట్ ముద్రణలో మార్పులు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలతో కూడిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల నిర్వహణలో భాగమైన 'పోస్టల్ బ్యాలెట్' పత్రాల ముద్రణ, అభ్యర్థుల పేర్ల కూర్పు, ఫార్మాట్‌పై ఎన్నికల అధికారులు పాటించాల్సిన స్పష్టమైన మార్గదర్శకాలను ఎస్ఈసీ విడుదల చేసింది.

**అభ్యర్థుల 3 కేటగిరీల విభజన** : పోస్టల్ బ్యాలెట్ పత్రాలపై పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లను నిబంధనల ప్రకారం 3 నిర్దిష్ట కేటగిరీలుగా వర్గీకరించి ముద్రించాలని అధికారులకు ఎస్ఈసీ సూచించింది. సాధారణ బ్యాలెట్ పత్రాలలో అభ్యర్థుల క్రమం ఎలా ఉంటుందో, పోస్టల్ బ్యాలెట్‌లో కూడా అదే వరుస క్రమాన్ని అనుసరించాల్సి ఉంటుంది.

కేటగిరీ-1: గుర్తింపు పొందిన జాతీయ మరియు రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీల అభ్యర్థులు.

కేటగిరీ-2: ఇతర రాష్ట్రాల్లో గుర్తింపు పొంది, ఇక్కడ నమోదైన రాజకీయ పార్టీల అభ్యర్థులు.

కేటగిరీ-3: స్వతంత్ర (ఇండిపెండెంట్) అభ్యర్థులు.

**తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో పేర్ల ముద్రణ** : పోస్టల్ బ్యాలెట్ పత్రంలో సమాచారం స్పష్టంగా అర్థమయ్యేలా ద్విభాషా విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థి పేరు మరియు ఆ అభ్యర్థికి చెందిన రాజకీయ పార్టీ పేరును మొదట తెలుగు భాషలో, దాని కింద ఇంగ్లీష్ భాషలో తప్పనిసరిగా ముద్రించాలి.

**పోస్టల్ బ్యాలెట్లపై 'సింబల్స్' నిషేధం** : పోస్టల్ బ్యాలెట్ పత్రాలకు సంబంధించి ఎస్ఈసీ మరొక కీలకమైన స్పష్టతనిచ్చింది. సాధారణ పోలింగ్ కేంద్రాల్లో ఉపయోగించే బ్యాలెట్ పేపర్లతో పోలిస్తే, పోస్టల్ బ్యాలెట్ పత్రాలపై ఎలాంటి ఎన్నికల గుర్తులు ముద్రించకూడదు. కేవలం అభ్యర్థి పేరు మరియు పార్టీ పేరు మాత్రమే ఉండాలని పేర్కొంది.

**అధికారులకు ఎస్ఈసీ ఆదేశాలు** : రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు ఈ సవరించిన మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, అత్యవసర సేవల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునే పోస్టల్ బ్యాలెట్ల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు లోబడి నిర్వహించడమే ఈ ఆదేశాల ముఖ్య ఉద్దేశమని ఎస్ఈసీ పేర్కొంది.

# వైద్య పరిశోధనల్లో విశ్వగుర్తింపు సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

కళాశాలలు, ఎంబీబీఎస్, పీజీ సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు.

దేశంలో వైద్య కళాశాలలు రెట్టింపునకు పైగా పెరిగాయని, ఎంబీబీఎస్ సీట్లు 21 వేల నుంచి సుమారు 1.20 లక్షలకు చేరాయని సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. వైద్య విద్యార్థులు కేవలం విద్యాభ్యాసానికే పరిమితం కాకుండా పరిశోధనల్లోనూ రాణించాలని సూచించారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు మెరుగైన పరిష్కారాలు కనుగొనే దిశగా యువ వైద్యులు ముందుకు రావాలని, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలకు గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు.



1986లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దూరదృష్టితో దేశంలోనే తొలి ఆరోగ్య శాస్త్రాల విశ్వవిద్యాలయంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఏర్పడిందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్య, ప్రజారోగ్య రంగాల అభివృద్ధిలో వర్సిటీ కీలక పాత్ర పోషించిందన్నారు. వైద్యులు, నర్సులు, దంత వైద్యులు, అనుబంధ ఆరోగ్య సంరక్షణ నిపుణులను పెద్ద సంఖ్యలో తీర్చిదిద్దిన వర్సిటీ నుంచి భవిష్యత్తులో నోబెల్ బహుమతి గ్రహీతలు రావాలని ఆకాంక్షించారు.

వైద్య వృత్తిలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలు, రోగుల పట్ల సానుభూతి, ఆప్యాయత ఎంతో ముఖ్యమని సీపీ రాధాకృష్ణన్ సూచించారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువత, వైద్యులు సమాజంలో విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. సమస్యలకు పరిష్కారాలు చూపే పరిశోధనలు, ఆవిష్కరణలే దేశ పురోగతికి బాటలు వేస్తాయని అన్నారు.

గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ దేశంలోనే తొలి వైద్య విశ్వవిద్యాలయంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. నాలుగు దశాబ్దాలుగా వైద్య విద్య, ప్రజారోగ్య సేవల్లో విశ్వవిద్యాలయం విశేష సేవలు అందిస్తోందని తెలిపారు. ఏఐ, డిజిటల్ టెక్నాలజీల వినియోగం వైద్య విద్యలో పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్‌వర్క్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. వర్సిటీ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.

వైస్‌ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రూబీ జూబ్లీ వేడుకలు నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. నాలుగు దశాబ్దాల ప్రస్థానంలో అల్లోపతి, డెంటల్, ఆయుష్, నర్సింగ్, ఫార్మసీ విభాగాల్లో లక్షలాది మంది నిపుణులను తీర్చిదిద్దినట్లు తెలిపారు. వైద్య పరిశోధనలను ప్రోత్సహించేందుకు విశ్వవిద్యాలయం ఇప్పటికే సుమారు రూ.13 కోట్లను కేటాయించిందని వెల్లడించారు.

ఆధునిక వైద్య అవసరాలకు అనుగుణంగా గైనకాలజీ ఎండోస్కోపీ, లాపరోస్కోపిక్ సర్జరీ, కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ, రిప్రొడక్టివ్ మెడిసిన్, ఫీటల్ మెడిసిన్, పీడియాట్రిక్ క్రిటికల్ కేర్ తదితర విభాగాల్లో పోస్ట్-డాక్టోరల్ ఫెలోషిప్ కోర్సులను ప్రారంభించినట్లు చంద్రశేఖర్ తెలిపారు. రీసెర్చ్ మెథడాలజీ, బయోస్టాటిస్టిక్స్, హాస్పిటల్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ వంటి అంశాల్లో సర్టిఫికెట్ కోర్సులు నిర్వహిస్తున్నామని, త్వరలో 'క్వాంటం బయాలజీ' కోర్సును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

వైద్యుల నిరంతర శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, పరిశోధనలకు రాష్ట్రంలో ప్రత్యేక 'మెడికల్ అకాడమీ' ఏర్పాటు చేయాలని చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. ఐఏఎస్ అధికారులకు ఎల్‌బీఎస్ఎన్ఏఏ, న్యాయాధికారులకు జ్యుడీషియల్ అకాడమీ తరహాలో వైద్యులకు కూడా నిరంతర శిక్షణ, ఆధునిక వైద్య పరిజ్ఞానం, పరిశోధనలకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని వివరించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ చట్టానికి అవసరమైన సవరణలు చేసి ప్రత్యేక అధ్యాయం ద్వారా మెడికల్ అకాడమీకి చట్టబద్ధత కల్పించాలని కోరారు.

ఎన్ఎంసీ మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ ఎం.కె. రమేష్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూనే మానవీయ విలువలు, నైతిక ప్రమాణాలకు ప్రాధాన్యం ఇచ్చే వైద్యులను తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థుల్లో చిన్న వయసు నుంచే పరిశోధనా దృక్పథం, ప్రశ్నించే తత్వం, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించాలని అన్నారు. వైద్య కళాశాలల్లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండటం దేశానికి బలమని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. వైద్య నైపుణ్యాలు, ఆంగ్ల భాషపై ప్రావీణ్యం, అందుబాటు ధరల్లో చికిత్స అందించే సామర్థ్యంతో భారత్ అంతర్జాతీయ హెల్త్ టూరిజం కేంద్రంగా ఎదుగుతోందన్నారు. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా వైద్యుడు-రోగి మధ్య విశ్వాసం, సానుభూతి, మానవీయ అనుబంధం కీలకంగానే ఉంటాయని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, విశ్వవిద్యాలయ మాజీ వైస్‌ఛాన్సలర్లు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, మాజీ రిజిస్ట్రార్లు, వైద్య నిపుణులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు. విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు.

# అర్నబ్ తుపాను.. పలు రైళ్లు రద్దు

**అమరావతి, అక్టోబర్ 26 (జర్నలిస్ట్ ఫైల్)**: రాష్ట్రంపై అర్నబ్ తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో దక్షిణ కోస్తా రైల్వే అప్రమత్తమైంది. తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, ఈదురుగాలులు వీస్తాయన్న వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అక్టోబర్ 27, 28 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని పలు మార్గాల్లో నడిచే రైళ్లను రద్దు చేసింది.



అక్టోబర్ 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరం-విజయవాడ 67261, విజయవాడ-మచిలీపట్నం 67263/67265, మచిలీపట్నం-విజయవాడ 67264/67256, మచిలీపట్నం-గుడివాడ 67271/67252/67254, గుడివాడ-మచిలీపట్నం 67272/67253/67255 సర్వీసులను రద్దు చేశారు. కాకినాడ పోర్ట్-విశాఖపట్నం 17267/17268, పార్వతీపురం-విశాఖపట్నం 07267/07268 రైళ్లు కూడా రెండు రోజుల పాటు నడవవు.

అక్టోబర్ 27న విజయవాడ-నరసాపురం 67258, నరసాపురం-విజయవాడ 67276, నరసాపురం-రాజమండ్రి 67246, విజయవాడ-నరసాపురం 17269, నరసాపురం-భీమవరం 17264, విజయవాడ-కాకినాడ పోర్ట్ 17257, విజయవాడ-రాజమండ్రి 67202, విజయవాడ-నరసాపురం 67257 రైళ్లను రద్దు చేశారు. విజయవాడ-మచిలీపట్నం 67267, నరసాపురం-గుంటూరు 67247, రాజమండ్రి-కాకినాడ పోర్ట్ 67301, రాజమండ్రి-విశాఖపట్నం 67285/67286 సర్వీసులు కూడా రద్దయ్యాయి.

అక్టోబర్ 28న మచిలీపట్నం-విజయవాడ, విజయవాడ-మచిలీపట్నం సర్వీసులు 67266/67268/67269/67270, విజయవాడ-భీమవరం 67275/67281, భీమవరం-నిడదవోలు 67277/67283, నిడదవోలు-భీమవరం 67278/67284, భీమవరం-విజయవాడ 67282 రైళ్లు నడవవు. కాకినాడ పోర్ట్-రాజమండ్రి 67302, కాకినాడ-విజయవాడ 17258, నరసాపురం-నిడదవోలు 67244/67245, నరసాపురం-విజయవాడ 17270 సర్వీసులను కూడా రద్దు చేశారు.

అదే రోజు గుంటూరు-రేపల్లె 67249/67223, రేపల్లె-గుంటూరు/తెనాలి 67250/67224, గుంటూరు/తెనాలి-విజయవాడ 67248/67222, విజయవాడ-గుంటూరు 67229, విజయవాడ-రాజమండ్రి 67262, భీమవరం-మచిలీపట్నం 67251 రైళ్లు కూడా రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు రైల్వే శాఖ తాజా సమాచారాన్ని పరిశీలించిన తర్వాతే ప్రయాణాలను నిర్ణయించుకోవాలని సూచించారు.

తుపాను సన్నద్ధతపై దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. నాలుగు డివిజన్ల డీఆర్ఎంలు, ఇతర అధికారులు పాల్గొన్న సమావేశంలో తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చేపట్టిన చర్యలను సమీక్షించారు. అత్యవసర పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు దక్షిణ కోస్తా రైల్వే ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఇది 24 గంటల పాటు పనిచేసేలా ఏర్పాట్లు చేశారు.

రైల్వే వంతెనలు, ట్రాక్‌లు, యార్డులు, సిగ్నలింగ్ వ్యవస్థలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులను జీఎం ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా పట్టాలపై నీరు నిలిచే పరిస్థితులు తలెత్తకుండా క్యాచ్ వాటర్ డ్రెయిన్లు, కాలువల్లో పూడికతీత పనులను వేగవంతం చేశారు. ప్రమాదానికి అవకాశం ఉన్న సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి అదనపు పెట్రోలింగ్ సిబ్బంది, వాచ్‌మెన్లను నియమించారు.

ఈదురుగాలులు, భారీ వర్షాల కారణంగా రైల్వే ట్రాక్‌లకు ఎలాంటి నష్టం జరిగినా వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన సామగ్రి, సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. తుపాను పరిస్థితులను నిరంతరం గమనిస్తూ రైళ్ల రాకపోకలు, ప్రయాణికుల భద్రతకు సంబంధించి అవసరమైన నిర్ణయాలను పరిస్థితులకు అనుగుణంగా తీసుకుంటామని రైల్వే అధికారులు వెల్లడించారు.

# తుపాను బాధితులకు 'మనమిత్ర'

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** : అమరావతి, అక్టోబర్ 26: తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. తుపాన్ సమయంలో విద్యుత్ అంతరాయం, చెట్లు కూలడం, గోడలు కూలిపోవడం, నీరు చేరడం తదితర సమస్యలను ప్రజలు ఈ సేవ ద్వారా నేరుగా సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చు.

'మనమిత్ర' సేవలను వినియోగించుకునేందుకు ప్రజలు 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో 'హాయ్' అని మెసేజ్ చేయాలి. అనంతరం కనిపించే సేవల ఆప్షన్‌లో లి'అర్నబ్ సైక్లోన్ ఇష్యూష్'లిను ఎంపిక చేసుకోవాలి. ఆ తర్వాత 'రిపోర్ట్ ఇష్యూ'ను ఎంచుకుని, 'కన్ఫర్మ్' ఆప్షన్ ద్వారా సమస్య నమోదుకు వెళ్లాలి. అనంతరం రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి.




రిజిస్ట్రేషన్‌లో భాగంగా ప్రజలు తమ పేరు, జిల్లా, మండలం వివరాలను నమోదు చేసి, తమ ప్రాంతంలో తుపాన్ కారణంగా ఎదురవుతున్న సమస్యను స్పష్టంగా తెలియజేయాలి. సమస్యకు సంబంధించిన ఫొటోలను కూడా వాట్సాప్ ద్వారా అప్లోడ్ చేసే అవకాశం ఉంది. దీంతో సమస్య తీవ్రతను అధికారులు త్వరగా గుర్తించి చర్యలు చేపట్టేందుకు వీలు కలుగుతుంది.

ప్రజలు నమోదు చేసిన సమస్యలను వెంటనే సంబంధిత ప్రాంత అధికారుల దృష్టికి పంపించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆర్టీజీఎస్ అధికారులు తెలిపారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 'మనమిత్ర' సేవలను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలని కోరారు.

## ఏపీ విద్యుత్ రంగానికి మహా ప్రాజెక్టు



(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 7,872 సర్క్యూట్ కిలోమీటర్ల విద్యుత్ ప్రసార లైన్లను నిర్మించనున్నారు. అలాగే రామాయపట్నం, కొప్పాకలలో కొత్తగా 400 కేవీ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 9,500 ఎంవీఏ సామర్థ్యంతో కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. దీని ద్వారా రాష్ట్ర విద్యుత్ ప్రసార వ్యవస్థ సామర్థ్యాన్ని మరింత పెంచే అవకాశం ఉంది.

పోర్టు ప్రాంతాలు, పారిశ్రామిక క్లస్టర్లకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో రామాయపట్నం 400 కేవీ సబ్‌స్టేషన్ కీలకంగా మారనుంది. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి పెరుగుతున్న నేపథ్యంలో దానిని జాతీయ విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానించేందుకు అవసరమైన ప్రసార మౌలిక వసతులను ఈ ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి చేయనున్నారు.

2029-30 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసేలా కేంద్రం ప్రణాళిక రూపొందించింది. గ్రీన్ ఎనర్జీ రంగం విస్తరణతోపాటు రాష్ట్రంలో విద్యుత్ ప్రసార వ్యవస్థ ఆధునికీకరణ, పారిశ్రామిక అవసరాలకు మెరుగైన విద్యుత్ సరఫరా, పునరుత్పాదక ఇంధన వినియోగం పెంపునకు ఈ ప్రాజెక్టు దోహదపడనుంది.

# తిరుపతికి ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

ఉందని కావున అందుకనుగుణంగా తగిన విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ సాయి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరమంతా సుందరీకరణ,ఇతర ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేపట్టాలని చెప్పారు. ఇంకా ఇతర ఏర్పాట్లకు సంబంధించి ఆయా శాఖల అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. నెట్ వర్కు సమస్య లేకుండా సమావేదిక ప్రాంతంలో ప్రత్యేక టవర్ ఏర్పాటు చేయాలని ఐటి శాఖ అధికారులను ఆదేశించారు.

ఈసమావేశానికి వర్చువల్ గా హాజరైన డిజిపి హరీశ్ కుమార్ గుప్త మాట్లాడుతూ డిశంబరులో జరిగే డిజిపిలు,ఐజిపిల సమావేశానికి సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించాలని సిఎస్ కు సూచించారు. కమిటీలోని ఉన్నతాధికారులు అందరూ ఏర్పాట్లకు సంబంధించి పూర్తిగా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఈసమావేశంలో అదనపు డిజిపి మధుసూదన్ రెడ్డి,హోం శాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్,సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు,కమీషనర్ సెకండరి హెల్తు చక్రధర్ బాబు,ఎస్ఐబి డిప్యూటీ డైరెక్టర్ అంబిక,ఐజి కాంతి రాణా తాతా తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే వర్చువల్ గా టిటిడి ఇఓ యం.రవిచంద్ర, ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్,టిఆర్అండ్బి కార్యదర్శి కె.శశిధర్,తిరుపతి కలెక్టర్ డా.వెంకటేశ్వర్,ఎస్పి,ఇతర విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శిలు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తుఫానుపై అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

తుఫాన్ ప్రభావిత మునిసిపాలిటీల కమిషనర్లతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితులపై సమీక్షించారు. మునిసిపల్ శాఖ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. తుఫాన్ ప్రభావంతో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. డ్రైనేజీల్లో నీరు నిలవకుండా ఇంజనీరింగ్, పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జనజీవనానికి అంతరాయం కలగకుండా పారిశుధ్య, డ్రైనేజీ వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని నారాయణ సూచించారు. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నంలోని కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అవసరమైన చోట పునరావాస చర్యలను వేగంగా చేపట్టాలని సూచించారు.

కాకినాడలో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో మంత్రి నారాయణ జిల్లా కలెక్టర్‌తో కూడా మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. ముందస్తు రక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గే వరకు అధికారులు, సిబ్బంది 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అవసరమైన వనరులు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.



# అభివృద్ధి అజెండాతో ప్రజల్లోకి ఎమ్మెల్సీ ఆలపాటి

## కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం





**తెనాలి, అక్టోబర్ 26 (జర్నలిస్ట్ ఫైల్) :** తెనాలి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి తోటకూర వెంకట రామణారావుతో కలిసి పట్టణంలోని 40, 41, 44, 48, 49 వార్డుల్లో సోమవారం పర్యటించి కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేపట్టారు.

ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలు, వ్యాపారులు, ఓటర్లను నేరుగా కలుసుకుంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల అభివృద్ధి, రహదారులు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలను ప్రజలతో చర్చించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే నాయకత్వం అవసరమని పేర్కొంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. చైర్మన్ అభ్యర్థి తోటకూర వెంకట రామణారావుతో పాటు ఆయా వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులకు మద్దతు ఇచ్చి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. తెనాలి పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకమని, స్థానిక సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారానికి కృషి చేసే నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**ప్రజల విశ్వాసమే బలం :** ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకత్వంతోనే పట్టణ ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి హామీలకే పరిమితం కాకుండా వాటిని కార్యరూపంలోకి తీసుకెళ్లేలా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రచారంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతు కోరారు. ప్రజల సమస్యలు, తెనాలి పట్టణ భవిష్యత్ అభివృద్ధి ప్రధాన అంశాలుగా ప్రచారం కొనసాగింది. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.






## గుంటూరు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా: లక్ష్మీ అపర్ణ



- **64వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో కూటమి మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ**

**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు నగర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ 64వ డివిజన్ లో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

కోవెలమూడి లక్ష్మీ అపర్ణ మాట్లాడుతూ.. గుంటూరులోనే ఉంటూ నగర అభివృద్ధిని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా గమనించానని లక్ష్మీ అపర్ణ పేర్కొన్నారు. మాజీ మేయర్ కోవెలమూడి నాని, స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు అందించిన సహకారం మాదిరిగానే తాను కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. గుంటూరును దేశంలోని అత్యుత్తమ నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్నదే తన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రామాంజనేయులు, కార్పొరేటర్ అభ్యర్థి యర్రంశెట్టి రాజేష్, కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్నబ్ తుపాను సహాయక చర్యల కోసం 20 జిల్లాలకు రూ.27 కోట్ల నిధులు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్‌లో అర్నబ్ తుపాను సహాయక చర్యల కోసం రాష్ట్ర ప్రభుత్వం 20 జిల్లాలకు రూ. 27 కోట్ల నిధులు విడుదల చేసింది.

బాపట్ల, కృష్ణా, ప.గో., కోనసీమ, తూ.గో., కాకినాడ, అనకాపల్లి జిల్లాలకు రూ. 2 కోట్ల చొప్పున నిధులు విడుదల చేశారు.

శ్రీకాకుళం, మార్కాపురం, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, అల్లూరి, పోలవరం, మన్యం, విశాఖపట్నం, విజయనగరం, శ్రీసత్యసాయి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు రూ.కోటి చొప్పున నిధులు మంజూరు చేస్తూ విపత్తుల నిర్వహణ శాఖ స్పెషల్ సీఎస్ జి. సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీలోకి పెద్ద ఎత్తున చేరికలు

- **టీడీపీలో చేరిన కొలనుకొండ సీపీఎం సీనియర్ నేత కాట్రగడ్డ శివన్నారాయణ**
- **ఆత్మకూరుకు చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నేత ముసలి జ్యోతిబసు**
- **పేరుకలపూడికి చెందిన వైసీపీ సీనియర్ నేత నూతలపాటి చెన్నకేశవరావు**
- **ఈమని గ్రామానికి చెందిన వైసీపీ నేత ఉయ్యూరు వెంకటేశ్వరరావు**
- **ఈమనికి చెందిన వైసీపీ నేత ముద్రబోయిన శ్రీను**
- **చిలువూరుకు చెందిన వైసీపీ నేత షేక్ యూసబ్**
- **వీరితో పాటు సుమారు 200 కుటుంబాలు టీడీపీలో చేరిక**
- **అందరికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్**



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి. తాడేపల్లి మండలం కొలనుకొండ గ్రామానికి చెందిన సీపీఎం మండల కమిటీ మాజీ సభ్యుడు, కాట్రగడ్డ శివన్నారాయణతో పాటు ఆ పార్టీకి చెందిన 100 కుటుంబాలు, మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన సీపీఎం మండల మాజీ కార్యదర్శి, మాజీ ఉప సర్పంచ్ ముసలి జ్యోతిబసుతో పాటు 40 కుటుంబాలు మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరాయి. దుగ్గిరాల మండలం పేరుకలపూడికి చెందిన వైసీపీ సీనియర్ నేత నూతలపాటి చెన్నకేశవరావుతో పాటు 10 కుటుంబాలు, దుగ్గిరాల మండలం ఈమని గ్రామానికి చెందిన వైసీపీ నేత ఉయ్యూరు వెంకటేశ్వరరావుతో పాటు వైసీపీకి చెందిన 15 కుటుంబాలు, ఈమనికి చెందిన వైసీపీ నేత ముద్రబోయిన శ్రీనుతో పాటు 15 కుటుంబాలు, దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామానికి చెందిన వైసీపీ నేత షేక్ యూసబ్ తో పాటు 10కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఉండవల్లి నివాసంలో వీరందరికీ టీడీపీ కండువాలు కప్పి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**అత్యధిక మెజార్టీతో గెలిపించారు :** ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. 2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు మంగళగిరికి వచ్చాను. నేనేంటో మీకు అర్థం కాలేదు. మీ సమస్యలేంటో నాకు తెలియవు. ఫలితంగా 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. అప్పటి నుంచి ఐదేళ్ల పాటు ప్రజల్లో ఉండి వారి సమస్యలు అర్థం చేసుకున్నా. మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం 26 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ పరంగా చేపట్టాం. అంతకుముందు 15 ఏళ్లు మంగళగిరి నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన వారు చేసిన అభివృద్ధిని, నేను చేపట్టిన కార్యక్రమాలను బేరీజు వేసుకుని 53వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశా. ఎంత ఎక్కువ మెజార్టీతో గెలిపిస్తే అంత బలం వస్తుందని ఆనాడు చెప్పా. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోనే మూడో అత్యధిక 91వేల మెజార్టీతో గెలిపించారు.

**7వేల ఇంటి పట్టాలు అందించిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానిది :** అత్యధిక మెజార్టీతో గెలిపించారు కనుకనే మంగళగిరి నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. కమ్యూనిటీ, అంగన్ వాడీ భవనాలు, పార్కులు, చెరువులు, శ్మశానాలు, చర్చిలు, దేవాలయాలు అభివృద్ధి చేశాం. దేశం మొత్తం మంగళగిరి వైపు చూసేలా నిడమర్రు ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేశాం. క్రమపద్ధతిలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. కక్షలు ముఖ్యం కాదు.. అభివృద్ధి ముఖ్యం అనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. మొదటి దశ కింద రూ. 1,300 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టాం. 2029 నాటికి ప్రతి గడపకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తాం. అండర్ గ్రౌండ్ డ్రింకింగ్ వాటర్, గ్యాస్, కరెంట్ అందిస్తాం. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు అందజేశాం. నూతన వస్త్రాలు, భోజనం పెట్టి ఇప్పటివరకు 7వేల ఇంటి పట్టాలు అందించిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానిది.

**మీ ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలి :** మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా ముందుకు తీసుకువెళ్తున్నాం. మీ ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని కోరుతున్నా. మంగళగిరిలో భారీ మెజార్టీతో గెలిపించడం వల్ల అడిగిన పనులు కాదనకుండా మంజూరు చేస్తున్నారు. దేశం మొత్తం మంగళగిరి వైపు చూసేలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనేది నా లక్ష్యం. నా మొదటి ప్రాధాన్యత మంగళగిరి. ఈ రోజు ఉప రాష్ట్రపతి వస్తే మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించాం. వారి సతీమణికి మంగళగిరి చేనేత చీరను బహూకరించాం. ఇక్కడ పుట్టకపోయినా మంగళగిరిని నా సొంతం చేసుకున్నా. మంగళగిరిని నా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా.

**నేతలు ప్రజల మనస్సు గెలుచుకోవాలి :** మంగళగిరి నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. నియోజకవర్గ అభివృద్ధికి ఐదేళ్లు అహర్నిశలు కష్టపడతా. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచేలా చూడాల్సిన బాధ్యత స్థానిక నాయకత్వానిదే. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి. ప్రజల మనస్సు గెలుచుకోవాల్సిన బాధ్యత ఇక్కడి నాయకులపై ఉంది. అహంకారం వీడాలి. అందరినీ కలుపుకొని పోవాలి. నియోజకవర్గ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి రూరల్ టీడీపీ అధ్యక్షుడు దాసరి కృష్ణ, మంగళగిరి మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విధ్వంసాలతో ప్రజల మద్దతు పొందలేరు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా అల్లర్లు, విధ్వంసాలకు పాల్పడుతోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. పుంగనూరు, తిరుపతి, రాయచోటి, పులివెందుల, కడప, దర్శి, కనిగిరి ప్రాంతాల్లో చోటుచేసుకున్న దాడులు ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజల నుంచి మద్దతు లభిస్తోందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు మద్దతు పలుకుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల మద్దతు పొందలేకే జగన్ హింసా రాజకీయాలను ఎంచుకున్నారని విమర్శించారు.

ఎన్నికలు ఏవైనా హింసను ప్రోత్సహించడమే జగన్ రాజకీయంగా మారిందని అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. ఐదేళ్ల వైసీపీ పాలనను చూసిన ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకే పరిమితం చేసినప్పటికీ జగన్ తీరు మారలేదని అన్నారు. కుట్రలు, దాడులు, విధ్వంసాలతో ప్రజల ఓట్లు సాధించలేరని జగన్ గుర్తించాలని సూచించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయ దుందుభి మోగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల తీర్పును గౌరవించి వైసీపీ నాయకత్వం తమ రాజకీయ విధానాలను సమీక్షించుకోవాలని అన్నారు. ఎన్నికల ఫలితాల తర్వాతైనా వైసీపీ నాయకులు, జగన్ రెడ్డి తమ వైఖరిని మార్చుకోవాలని అనగాని సత్యప్రసాద్ సూచించారు.

## ఎన్నికల ప్రచార ఖర్చులపై కీలక మార్గదర్శకాలు

- **అభ్యర్థి పేరు, ఫొటో ఉంటే ఖర్చు అతనిదే.. పార్టీ నేతల ఫొటోలైతే పార్టీకే**

**అమరావతి, అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార ఖర్చుల లెక్కింపుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రకటనల్లో అభ్యర్థి పేరు లేదా ఫొటో ఉంటే ఆ ప్రకటనకు సంబంధించిన మొత్తం ఖర్చును సదరు అభ్యర్థి ఎన్నికల ఖర్చులోనే లెక్కిస్తామని స్పష్టం చేశారు.

అభ్యర్థి పేరు లేదా ఫొటో లేకుండా కేవలం రాజకీయ పార్టీ నేతల ఫొటోలతో సాధారణ ప్రచార ప్రకటనలు ఇస్తే వాటి ఖర్చును సంబంధిత రాజకీయ పార్టీ ఖాతాలో జమ చేస్తామని అధికారులు తెలిపారు. ఇదే విధంగా పోస్టర్లు, బ్యానర్లు, జెండాలు, ఇతర ప్రచార సామగ్రిపై అభ్యర్థి పేరు లేదా ప్రస్తావన ఉంటే ఆ ఖర్చు అభ్యర్థి ఎన్నికల ఖర్చులో భాగంగానే పరిగణిస్తామని పేర్కొన్నారు.

# ‘అర్నబ్’ తీవ్ర తుఫాను నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** బంగాళాఖాతంలో ఏర్పడిన ‘అర్నబ్’ తుఫాను తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు, రైతులు, మత్స్యకారులు, పశు పోషకులు, పౌల్ట్రీ రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. పశ్చిమ మధ్య ప్రాంతంలో కొనసాగిన తీవ్ర వాయుగుండం తుఫానుగా మారిందన్నారు. అక్టోబర్ 26 అర్ధరాత్రికి తీవ్ర తుఫానుగా, 27న అత్యంత తీవ్ర తుఫానుగా బలపడి, 28వ తేదీ ఉదయం బాపట్ల--విశాఖపట్నం మధ్య ఆంధ్రప్రదేశ్--యానాం తీరాన్ని దాటే అవకాశముందన్నారు. తీరం దాటే సమయంలో గంటకు 115-125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా, గరిష్ఠంగా 140 కిలోమీటర్లకు చేరవచ్చని హెచ్చరించారు. అక్టోబర్ 27, 28 తేదీల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే ప్రమాదమున్నందున అధికారులు జారీచేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

తీరప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అవసరమైతే ముందుగానే సురక్షిత ప్రాంతాలు, పునరావాస శిబిరాలకు తరలివెళ్లాలని, అత్యవసర మందులు, తాగునీరు, పొడి ఆహారం, టార్చ్‌లైట్లు, బ్యాటరీలు, మొబైల్ ఛార్జర్లు, ముఖ్యమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన తీగలు, పెద్ద చెట్లు, బలహీన భవనాలు, హోర్డింగులు, నిర్మాణ ప్రాంతాలకు దూరంగా ఉండాలని, వరదనీటిలో మునిగిన విద్యుత్ పరికరాలను తాకవద్దని స్పష్టం చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దివ్యాంగుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అనవసర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. కలుషిత నీటిని వినియోగించకుండా కాచి చల్లార్చిన నీటిని తాగాలని, భారీ గాలులు, ఉరుములు, పిడుగుల సమయంలో బయటకు వెళ్లవద్దని కోరారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని, ఇప్పటికే సముద్రంలో ఉన్న పడవలు తక్షణమే సురక్షిత తీరాలకు చేరుకోవాలని ఆదేశించారు. పడవలు, వలలు, ఇంజిన్లు, ఇతర సామగ్రిని భద్రపరచుకోవడంతో పాటు బీచ్‌లు, రేవులు, సముద్రపు గట్ల వద్దకు ఎవరూ వెళ్లవద్దని హెచ్చరించారు.

తుఫాను ప్రభావంతో పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, మినుము, పెసర, కంది తదితర పంటలను వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు కోసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ధాన్యం, వ్యవసాయ ఉత్పత్తులు తడవకుండా టార్పాలిన్లతో కప్పి భద్రపరచుకోవాలన్నారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా మురుగు కాలువలను శుభ్రం చేయాలని, వరి పైరుపై వర్షాల సమయంలో యూరియా, ఇతర ఎరువుల పైపూతను వాయిదా వేయాలని సూచించారు. పత్తిలో పింక్ బోల్‌వార్మ్, తామర పురుగులు, మొక్కజొన్నలో కాండం కుళ్లు, కత్తెర పురుగు, వేరుశనగలో టిక్కా ఆకుమచ్చ, వేరు కుళ్లు, పప్పుధాన్యాల్లో కాయ తొలుచు పురుగుల ఉధృతిని వర్షాల



అనంతరం పరిశీలించాలన్నారు. తడిసిన పత్తి, ధాన్యం, కాయలు, గింజలను పూర్తిగా ఆరబెట్టిన తరువాతే నిల్వ చేయాలని తెలిపారు.

మిరప, టమాటా, వంగ, బెండ తదితర కూరగాయల పొలాల్లో నీటి పారుదల సక్రమంగా ఉండేలా చూడాలని, తీగజాతి పంటల పందిళ్లను బలపరచాలని సూచించారు. అరటి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు మద్దతు కర్రలు ఏర్పాటు చేయాలని, పండిన పండ్లు, కూరగాయలను అనుకూల వాతావరణంలో కోసి భద్రపరచుకోవాలన్నారు. చెరకు, ఇతర నిలువు పంటలు గాలులకు పడిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాల తరువాత ఆకుమచ్చలు, బ్యాక్టీరియా వ్యాధులు, కాండం, వేరు కుళ్లు లక్షణాలను పరిశీలించాలని తెలిపారు. వర్షాలు కురుస్తున్నప్పుడు పురుగుమందుల పిచికారీ చేయకూడదని, పంట పరిస్థితిని బట్టి శాస్త్రవేత్తల సలహాతో మాత్రమే ఎరువులు, మందులు వినియోగించాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ధాన్యం బస్తాలను ఎత్తైన ప్రదేశాల్లో ఉంచాలని, కోత యంత్రాలు, ట్రాక్టర్లు, పంపుసెట్లు, డ్రిప్ వ్యవస్థలు, విద్యుత్ మోటార్లను వరదనీటి నుంచి రక్షించుకోవాలన్నారు.

తుఫాను అనంతరం పొలాల్లో నిల్వ నీటిని తొలగించి పంటలు, పశువులు, కోళ్ల షెడ్లు, వ్యవసాయ పరికరాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని మంత్రి పేర్కొన్నారు. నష్టానికి సంబంధించిన ఫొటోలు, పత్రాలను భద్రపరచుకుని సంబంధిత అధికారులకు, బీమా సంస్థలకు నిబంధనల ప్రకారం తెలియజేయాలన్నారు. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల సూచనలను స్థానిక వాతావరణ పరిస్థితులు, పంట దశ, నేల స్వభావానికి అనుగుణంగా పాటించాలని కోరారు. భారత వాతావరణ శాఖ, రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ, జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల నుంచి వెలువడే అధికారిక సమాచారాన్నే పరిగణనలోకి తీసుకోవాలని, వదంతులను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. పంటలు, ఆస్తులను కాపాడుకునే ప్రయత్నంలో రైతులు, ప్రజలు ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని, ముందస్తు అప్రమత్తతతోనే తుఫాను నష్టాన్ని తగ్గించుకోవచ్చని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# పౌర్ణమి ఆదివారం సందర్భంగా శ్రీ భవాని మందిరంలో ఎమ్మెల్యే

## చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు



**సంగారెడ్డి, అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :** సదాశివపేట పట్టణంలోని హోట్కర్ పెట భవసాగర్ క్షత్రియ సమాజ్‌కు చెందిన శ్రీ భవాని మందిరంలో పౌర్ణమి ఆదివారం సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ భవాని అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సదాశివపేట పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించారు.పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీ భవాని అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శంకర్ గౌడ్, అర్జున్, తులసి దాస్, హరి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలతో ముచ్చటించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :** మీరిచ్చిన గోదావరి జలాల దయతో ధాన్యం దిగుబడి బాగా వచ్చింది మీకు రుణపడి ఉంటాం..* హమాలీలు మంత్రి తుమ్మల కు ఆనందంతో చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ఆదివారం మధ్యాహ్నం కల్లూరు వెళుతూ మార్గమధ్యంలో బోడుమల్లె వద్ద ధాన్యం కాటా వేస్తున్న హమాలీలతో ముచ్చటించారు. ధాన్యం దిగుబడి ఎలా ఉంది? రేటు ఎంత ఉన్నది?? తెలుసుకుంటూ.. ఈ ప్రాంతంలో వరి పంట సాగు ఎలా ఉన్నది అని మంత్రి తుమ్మల గారు హమాలీలను అడిగి తెలుసుకున్నారు రాష్ట్రంలో ఎన్నినో ప్రభావం ఉన్న మీ ముందు చూపుతో గోదావరి జలాలు తో మా మండలంలో వరి సాగు ఎక్కువగా ఉన్నదని. మీ దయతోనే ఈ ప్రాంతంలో వరి పంటకు నీటి ఎద్దడి లేకుండా జరిగిందని హమాలీలు Crispy తుమ్మలకు తెలిపారు. మార్గమధ్యంలో మంత్రి తుమ్మల కారు ఆపి తమతో మాట్లాడటం పట్ల ధాన్యం హమాలీల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

# బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద పేదలకు అన్నదానం

- రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం
- నవదీప ఫౌండేషన్ సహకారంతో





**హైదరాబాద్,అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్):** హైదరాబాద్ బంజారా హిల్స్ లో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా పాల్గొని, స్వయంగా ఆహారం పంపిణీ చేశారు.సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.పేద ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే పేద రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. 'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు!

- అసత్య ప్రచారకుల ఆటలు సాగనివ్వం.. చట్టపరంగా ఎదుర్కొంటాం
- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు విజయరెడ్డి బొబ్బిలి హెచ్చరిక
- నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు.. నకిలీ చిత్రంపై సమగ్ర విచారణకు విజ్ఞప్తి



**నేరేడ్‌మెట్, అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రజాప్రతినిధులపై అసత్య ప్రచారాలు చేస్తూ వారి పేరుప్రతిష్ఠలను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు విజయరెడ్డి బొబ్బిలి ఘాటుగా హెచ్చరించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని కృత్రిమ మేధ సాయంతో నకిలీ చిత్రాన్ని రూపొందించి, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారనే ఆరోపణలపై ఆయనతో పాటు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు ఆదివారం నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాజకీయ విమర్శల పేరుతో నిరాధార ఆరోపణలు చేయడం, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగించడం తగదని విజయరెడ్డి స్పష్టం చేశారు.నకిలీ చిత్రంతో దుష్ప్రచారమా?'555 సందీప్ ఆర్ కె ఓ యూత్ ఐకాన్ ' పేరుతో ఉన్న వాట్సాప్ సమూహంలో ఎమ్మెల్యేను భూ వివాదం, పోలీసు కేసుతో ముడిపెడుతూ ఒక చిత్రాన్ని ప్రచారం చేసినట్లు ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఆ చిత్రం కృత్రిమ మేధతో రూపొందించిన నకిలీ చిత్రమని వారు పేర్కొన్నారు. ఈ ప్రచారం వెనుక ఎవరున్నారు? చిత్రాన్ని ఎవరు రూపొందించారు? ఎవరు ఇతర సమూహాలకు పంపించారు? అనే అంశాలను నిగ్గు తేల్చాలని పోలీసులను కోరారు. సమూహ నిర్వాహకుడిగా పేర్కొన్న సందీప్ పాత్రపైనా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన చిత్రాలు, సందేశాల ప్రతులను ఆధారాలుగా అందించినట్లు తెలిపారు.విజయరెడ్డి బొబ్బిలి ఘాటు హెచ్చరికప్రజల్లో ఆదరణ పొందుతున్న నాయకులపై నిరాధార ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నాలను రాజకీయంగా, చట్టపరంగా ఎదుర్కొంటామని విజయరెడ్డి బొబ్బిలి పేర్కొన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియకుండా అపోహలు సృష్టించే ప్రచారాలను ప్రోత్సహించకూడదన్నారు. సాంకేతికతను ఉపయోగించి నకిలీ చిత్రాలు సృష్టించడం, వాటిని నిజమైనవిగా నమ్మించేలా ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు విచారణలో తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సాంకేతికత దుర్వినియోగంపై ఆందోళనకృత్రిమ మేధతో చిత్రాలను మార్చడం, కల్పిత దృశ్యాలను సృష్టించడం సులభమైన ప్రస్తుత పరిస్థితుల్లో సామాజిక మాధ్యమాల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు సూచించారు. నిర్ధారణ కాని సమాచారాన్ని నిజమని నమ్మి ఇతరులకు పంపడం వల్ల వ్యక్తుల గౌరవానికి భంగం కలగడమే కాకుండా సమాజంలో అపోహలు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు.బాధ్యులెవరో తేల్చాలి....ప్రచారంలో ఉన్న చిత్రానికి మూలం ఏమిటి? దాన్ని రూపొందించినవారెవరు? వ్యాప్తి చేయడంలో ఎవరెవరి పాత్ర ఉంది? అనే అంశాలపై పోలీసులు సమగ్ర విచారణ జరపాలని ఫిర్యాదుదారులు కోరారు. తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట వేసి, బాధ్యులుగా నిర్ధారణ అయిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఫిర్యాదుపై పోలీసుల అధికారిక స్పందన, దర్యాప్తు వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ఫిర్యాదుదారులు చేసిన ఆరోపణలు విచారణలో నిర్ధారణ కావాల్సి ఉంది.

# జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం చూపాలి

- పాలకులకు వ్యక్తిగత కక్షలు ఉండకూడదు.. పదవికి న్యాయం చేయాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి ఎంపీ ఈటల రాజేందర్ హితవు
- 27 నుంచి పాదయాత్ర.. ఒక్క కిలో చెత్త కూడా జవహర్‌నగర్‌కు రానివ్వొద్దు





**జవహర్‌నగర్, అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :** జవహర్‌నగర్ డంపింగ్ యార్డు కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులకు వ్యక్తిగత కక్షలు ఉండకూడదని, గొప్ప పదవిలో ఉండటం కంటే ఆ పదవికి ఎంత న్యాయం చేస్తున్నామన్నదే ముఖ్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్యను పరిష్కరించి ప్రజల గుండెల్లో నిలిచిపోతారా? లేక కాలగర్భంలో కలిసిపోతారా? అనేది ఆయన నిర్ణయించుకోవాలని వ్యాఖ్యానించారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు కాలుష్య నియంత్రణ, బాధితుల సమస్యల పరిష్కారంపై శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన అఖిలపక్ష, మేధావుల రౌండ్‌టేబుల్ సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడారు. ప్రొఫెసర్ మురళీ మనోహర్ సమావేశానికి అధ్యక్షత వహించగా, పర్యావరణవేత్తలు, మేధావులు, డంపింగ్ యార్డు బాధితులు పాల్గొన్నారు.నరకప్రాయంగా స్థానికుల జీవనంజవహర్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం కారణంగా ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారని అన్నారు. డంపింగ్ యార్డు చుట్టుపక్కల దాదాపు 30 కిలోమీటర్ల పరిధిలో కాలుష్య ప్రభావం ఉందని పేర్కొన్నారు. మహిళలకు గర్భస్రావాలు జరుగుతున్నాయని, పిల్లలు చర్మ వ్యాధులతో బాధపడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఒకప్పుడు కుక్కలు చిన్నారిపై దాడి చేసిన ఘటన ఈ ప్రాంత పరిస్థితులను వెలుగులోకి తెచ్చిందని గుర్తుచేశారు. ప్రజల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.నాలుగు నెలలైనా ముందడుగు లేదుజవహర్‌నగర్ ప్రజల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి స్వయంగా తీసుకెళ్లానని ఈటల రాజేందర్ తెలిపారు. సమస్య పరిష్కారానికి సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించడంతో సమావేశం నిర్వహించినప్పటికీ, నాలుగు నెలలు గడిచినా ఆశించిన పురోగతి లేదని విమర్శించారు. ప్రజలు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన పాలకులు సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. చట్టాలు, న్యాయస్థానాల తీర్పులపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లే పరిస్థితి రావడం ఆందోళనకరమని పేర్కొన్నారు. రాంకీ సంస్థకు డబ్బు, పలుకుబడి ఉన్నాయనే కారణంతో న్యాయస్థానాల ఆదేశాలు అమలు కాకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై సంబంధిత సంస్థ, ప్రభుత్వ వివరణ వెలువడాల్సి ఉంది.చెత్తను సంపదగా మార్చే సాంకేతికతచెత్త నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ఎంపీ సూచించారు. చెత్తను విద్యుత్తు ఉత్పత్తి, జీవవాయువు తయారీ, సేంద్రియ ఎరువుల ఉత్పత్తికి ఉపయోగించే పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇతర ప్రాంతాల్లో చెత్తను శుద్ధి చేసి పునర్వినియోగం చేస్తున్న విధానాలను పరిశీలించి, జవహర్‌నగర్‌లోనూ కాలుష్యాన్ని తగ్గించే సాంకేతిక పరిష్కారాలను అమలు చేయాలని అన్నారు. కొత్తగా మరో ప్రాంతంలో చెత్తను తరలించి ప్రజలకు ఇబ్బందులు కలిగించడం కాకుండా, కాలుష్యం లేని సాంకేతికతతోనే చెత్త నిర్వహణ చేపట్టాలని సూచించారు.రాంకీ సంస్థ సామాజిక బాధ్యత నిధులను స్థానిక ప్రజలకు తాగునీరు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ నిధులు స్థానికుల ప్రయోజనాలకు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలించాలని పేర్కొన్నారు. చెత్త ఏరుకుని జీవించే వారికి కూడా ఇబ్బందులు కలిగిస్తున్నారనే ఫిర్యాదులు అందాయని, ఈ వ్యవహారంపై అధికారులు దృష్టి సారించాలని కోరారు.పార్లమెంట్‌లోనూ సమస్యను ప్రస్తావించాజవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యను పార్లమెంట్‌లో ప్రస్తావించానని ఈటల రాజేందర్ తెలిపారు. కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిసి సమస్య తీవ్రతను వివరించినట్లు పేర్కొన్నారు. కేంద్రం నుంచి అవసరమైన నిధులు తీసుకురావాల్సిన బాధ్యతను కూడా తాము తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తే సమస్యకు పరిష్కారం సాధ్యమన్నారు. డంపింగ్ యార్డు వల్ల కలిగే కాలుష్యాన్ని నియంత్రించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించి, దశలవారీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.27 నుంచి పాదయాత్రజవహర్‌నగర్ బాధితుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27 నుంచి పాదయాత్ర ప్రారంభించనున్నట్లు ఈటల రాజేందర్ ప్రకటించారు. ప్రతి బాధిత కుటుంబం నుంచి ఒకరు పాదయాత్రలో పాల్గొనాలని భావిస్తున్నట్లు తెలిపారు. సమస్య పరిష్కారమయ్యే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి ప్రజలకు న్యాయం చేస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. అప్పటివరకు ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తానన్నారు.రాజకీయాలకు అతీతంగా పరిష్కారం చూపాలి.....జవహర్‌నగర్ సమస్యను రాజకీయ వివాదంగా మార్చవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈటల రాజేందర్ సూచించారు. రాజకీయ కక్షల కారణంగా ప్రజలకు అన్యాయం జరగకూడదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వంపై చర్యల పేరుతో రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని వ్యాఖ్యానించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలకులు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.జవహర్‌నగర్‌కు కొత్తగా చెత్తను తరలించడాన్ని నిలిపివేయడంతో పాటు, ఇప్పటికే పేరుకుపోయిన చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేసి పునర్వినియోగం చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, ఈ విషయంలో ఇకనైనా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని కోరారు.

# రాష్ట్రస్థాయి ఫుట్బాల్ కి మల్లెమడుగు విద్యార్థి మురళి ఎంపిక

**ఖమ్మం, అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :**

శనివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన అండర్ 14 ఎస్జీఎఫ్ బాలుర ఫుట్బాల్ సెలక్షన్స్ లో పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు విద్యార్థి ఎస్ మురళి అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఫుట్బాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా టీం నుండి ఎంపికయ్యా డని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సాంబమూర్తి ,పిడి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ జూనియర్ బాయ్స్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ క్రీడలు సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ మేడ్చల్ మల్కాజ్గిరిలో అక్టోబర్ 29 నుండి 30 వరకు జరగనున్నట్లు వారు తెలియజేశారు. రాష్ట్రస్థాయి ఫుట్బాల్ చంపియన్షిప్ పోటీలకు ఎంపికైన విద్యార్థి మురళిని, పాఠశాల పిడి కృష్ణయ్యను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేణి, గ్రామ పెద్దలు , ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.



# జూలూరుపాడు మండలంలో పర్యటించిన బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్



**ఖమ్మం, అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :** జూలూరుపాడు మండలంలో పర్యటించిన వైరా బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్. బుడిపూడి మాణిక్యం మరణవార్త తెలుసుకుని వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం గోపుతండాలో బోడ మిరియాలు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# స్వర్ణగిరి లో నృత్య పుష్పాంజలి చేసిన స్మరణ డాన్స్ అకాడమీ విద్యార్థులు





**ఘట్కేసర్, అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్మరణ డాన్స్ అకాడమీ విద్యార్థులు నృత్య పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించారు. స్వర్ణగిరి దేవాలయ ప్రాంగణం లోని శ్రీవారి కళావేదిక లో స్మరణ డాన్స్ అకాడమీ నిర్వాహకులు గురు ప్రియాంక కృష్ణచైతన్య నేతృత్వం లో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించేలా స్మరణ విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. అనంతరం సంస్థ నిర్వాహకులు నాగేంద్ర యాదవ్ చేతుల మీదుగా నాట్య గురువు ప్రియాంక, వారి శిష్య బృందాన్ని ఘనంగా సన్మానించి స్వర్ణ మంజరి అవార్డును అందజేశారు.

# రాష్ట్ర స్థాయి పోటీలు ఎంపికైన మేకల మాన్విత్ సాయి రామారావు

**ఖమ్మం, అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :**

రాష్ట్ర స్థాయి స్కేటింగ్ లో పాల్గొనే జిల్లా జట్టును ఎంపిక చేసేందుకు ఖమ్మం నగరంలో గల సర్దార్ పటేల్ స్టేడియంలో పోటీలునిర్వహించడం జరిగింది. ఈపోటీలో సుమారు 30 మందిక్రీడాకారులు పాల్గొన్నగా ఆరు నుండి ఎనిమిది ఏళ్ల విభాగంలోపు చిన్నారులు రంగంలోకిదిగారు. రింక్ అంశంలో తమవయస్సుకు తగిన వేగాన్ని ప్రదర్శించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు పలువురు అర్హత సాధించారు. వీరిలో స్కేటింగ్ లో మేకల మన్విత్ సాయి రామారావు 400 మీటర్స్ లో ఒక కాన్స పథకం తో పాటు 600 మీటర్స్ లో బంగారు పథకం సాధించారు. రాష్ట్ర స్థాయి జట్టులో స్థానం సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారిని పలువురు అభినందించారు.



# అడవుల్లో 1,000 విత్తన బంతుల విస్తరణ

- పర్యావరణ పరిరక్షణలో ఇండియన్ కామన్ ఫార్మర్ క్లబ్ ఖమ్మం ముందడుగు

**ఖమ్మం, అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :**

పర్యావరణ పరిరక్షణ, అడవుల పునరుజ్జీవనం, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్ నేషనల్ ఇచ్చిన లక్ష విత్తన బంతుల తయారీ, విస్తరణ పిలుపులో భాగంగా ఇండియన్ కామన్ ఫార్మర్ క్లబ్ (ఐసిఎఫ్) ఖమ్మం ఆధ్వర్యంలో ఆదివారం ములుగు జిల్లాలోని పెద్దమ్మగట్టు, పసర ప్రాంతంలోని మేడారం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో 1,000 విత్తన బంతులను అడవిలో చల్లే కార్యక్రమం నిర్వహించారు. అడవుల్లో సహజంగా మొక్కలు మొలకెత్తి, పచ్చదనం విస్తరించేందుకు విత్తన బంతుల చల్లడం ఎంతో ఉపయోగకరమైన పర్యావరణ కార్యక్రమమని నిర్వాహకులు తెలిపారు. ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ఇండియన్ కామన్ ఫార్మర్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు బొమ్మగాని నరసింహారావు, ఆదర్శ రైతు వేముల కృష్ణయ్య, ఐసి ఎఫ్ క్లబ్ సభ్యులు దొంతగాని నాగేశ్వరరావు, వేముల మురళి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్ నేషనల్ లక్ష్యసాధనలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ఇండియన్ కామన్ ఫార్మర్ క్లబ్ ఖమ్మం సభ్యులను ఇంపాక్ట్ ఇంటర్ నేషనల్ రీజియన్-3 ప్రాంతీయ అధ్యక్షులు ఎం.డి. నవాబ్ పాషా, ఇతర సభ్యులు అభినందించారు.విత్తన బంతుల కార్యక్రమం ద్వారా అడవుల విస్తీర్ణం పెంపొందించడంతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు దోహదపడవచ్చని, సమాజంలో పర్యావరణ స్పృహను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు."ప్రకృతిని కాపాడటం మన బాధ్యత. నేడు చల్లిన విత్తనం రేపటి పచ్చని అడవికి పునాది" అనే సందేశంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.






# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులతో పాటు గ్రాడ్యుయేట్లు ఓట్లు నమోదు చేసుకోవాలి

## : డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

- పాల్వంచ నవభారత్ సెంటరులో ఆన్లైన్ నమోదులో పాల్గొన్న కొత్వాల

**ఖమ్మం, అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను గ్రాడ్యుయేట్లు అయిన కాంగ్రెస్ శ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఓట్లు నమోదు చేసుకోవాలని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతం నవభారత్ సెంటరులో 33వ డివిజన్ కార్పొరేటర్ బానోత్ బాలునాయక్ ఆధ్వర్యంలో శనివారం ఆన్లైన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ అక్టోబర్ 31 తేది 2023 సంవత్సరం వరకు పట్టభద్రులైన పాత, కొత్త ఓటర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ నమోదుకు చివరి తేదీ నవంబర్ 6 తేది అని, గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని కొత్వాల అన్నారు. నవభారత్ సెంటరులో 31, 32, 33, 48 డివిజన్ ల గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుకు కాంగ్రెస్ పార్టీ ఆన్లైన్ ప్రక్రియ చేపట్టిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో 33 డివిజన్ కార్పొరేటర్ బానోత్ బాలునాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, 48 డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్, నాయకులు బానోత్ రాములు నాయక్, గుగులోత్ రవి, వీరస్వామి, కోకా నాయక్, సీతయ్య, ఇస్లావత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# లింగాల కమల్ రాజుకు కేటీఆర్, హరీశ్ రావు జన్మదిన శుభాకాంక్షలు

**ఖమ్మం, అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :**

మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు కి వారు శుభాకాంక్షలు తెలియజేసి ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న లింగాల కమల్ రాజుని ఈ సందర్భంగా వారు అభినందించారు.పార్టీ నాయకత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో మరింత ఉత్సాహంగా ప్రజల్లో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని కమల్ రాజు పేర్కొన్నారు. లింగాల కమల్ రాజు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాజీవితం విజయవంతంగా కొనసాగాలని నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయి.





## పోలింగ్, కౌంటింగ్‌ల సందర్భంగా దుకాణాలు బంద్



○ 30 సాయంత్రం నుండి మద్యం దుకాణాలు బంద్

**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు నగర పాలక సంస్థ, తెనాలి పురపాలక సంఘం పరిధిలో మద్యం దుకాణాలలో ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి విక్రయాలు నిలుపుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గుంటూరు నగర పాలక సంస్థ, తెనాలి పురపాలక సంఘం పరిధిలో స్థానిక సంస్థల పోలింగ్ నవంబరు 1వ తేదీన జరుగుతున్నందున, నగర పాలక సంస్థల చట్టం 1955, రాష్ట్ర పురపాల చట్టం 1965 లలో గల నిబంధనల మేరకు విక్రయాలు నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు.
నవంబరు 3వ తేదీన కౌంటింగ్ ఉన్నందున, 48 గంటల ముందు నుండి మద్యం విక్రయాలు చేయరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల నిబంధనలు, సంబంధిత చట్టాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## అర్నాబ్ తుఫానుకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** అర్నాబ్ తుఫాను దృష్ట్యా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. అర్నాబ్ తుఫాను పై రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను ను ఎదుర్కొనుటకు జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉందని తెలిపారు. అన్ని శాఖలను అప్రమత్తం చేసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పారు. తుఫాన్ కారణంగా
భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు సమాచారాన్ని తెలుసుకుంటకు, ప్రజలు మన సమస్యలను తెలియజేయుటకు జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు డివిజనల్ కార్యాలయాల్లోనూ మండల కార్యాలయాల్లోనూ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 08632234014 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అన్నారు. రేయింబవళ్ళు పర్యవేక్షణకు సిబ్బందిని నియమించడం జరిగిందని చెప్పారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వి.శ్రీనివాసరెడ్డి (9966990479), సి.హెచ్. శ్రీనివాసరావు ( 9290402095)., మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు కె.ఎస్.ఎన్.ఆర్ ప్రసాద్ (9030046634), ఎన్.పుల్లారావు (9908593919)., రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు కె.విజయ కార్తీక్ (8328434159), పి. ప్రణయ్ కుమార్ (9493347430) విధుల్లో ఉంటారని అన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## జీఎంసీ ఎన్నికల నేపథ్యంలో అరండల్‌పేటలో పోలీసుల కవాతు



**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ (జీఎంసీ) ఎన్నికలు నవంబర్ 1న జరగనున్న నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావం కల్పించేందుకు అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం పోలీసుల కవాతు నిర్వహించారు.
గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఉదయం 9 గంటలకు నిర్వహించిన ఈ కవాతును వెస్ట్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు పర్యవేక్షించారు. అరండల్‌పేట సీఐ కె. ఆరోగ్యరాజు, నగరంపాలెం సీఐ రాజేష్, పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు, వెస్ట్ సబ్ డివిజన్‌కు చెందిన ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ఎస్టీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.
భారత్‌పేట 6వ లైన్ నుంచి ప్రారంభమైన కవాతు శారదా కాలనీ, రాజీవ్ గాంధీ నగర్, సంజీవయ్య నగర్, వసంతరాయపురం మీదుగా డొంక రోడ్డు వరకు కొనసాగింది. రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, శాంతిభద్రతలను కాపాడటమే కవాతు ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు.
ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలా అప్రమత్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, ఎన్నికల నిర్వహణలో పోలీసులకు సహకరించాలని పోలీసులు కోరారు.

## మాస్టర్ మైండ్స్ అధినేత మట్టుపల్లి మోహన్‌తో కోవెలమూడి నాని భేటీ



**గుంటూరు,అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు నగర కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో మాజీ మేయర్ కోవెలమూడి నాని, మాస్టర్ మైండ్స్ కళాశాలల అధినేత మట్టుపల్లి మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణతో పాటు కూటమి కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా ఓటు వేసి, కూటమికి భారీ మెజారిటీ అందించాలని కోరారు.

# ప్రజలను ఓట్లు అడిగే హక్కు వైసీపీకి ఉందా ?

○ తూర్పులో అభివృద్ధి గురించి పట్టించుకున్నారా ?

○ ప్రజల వద్ద ఏ సమాధానం చెబుతారు ?

○ నందివెలుగు బ్రిడ్జి, రైల్వే లైన్లు, డ్రెయిన్లు, రోడ్ల పనులు చేపట్టాం

○ అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాం

○ సీఎం చంద్రబాబు విజన్ తో రాష్ట్రానికి మేలు

○ కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి

○ 7,8,9,73,74 డివిజన్లలో ప్రచారం నిర్వహించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** 'ప్రజలను ఓట్లు అడిగే హక్కు వైసీపీకి ఉందా ? గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పదేళ్ల కాలంలో ఒక్క అభివృద్ధి పనులైనా చేశారా ? ఇప్పుడు ప్రజలను వద్దకు ఎలా వెళతారు ? రెండున్నరేళ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలను అందించాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ సమష్టి కృషి ఇది. అందరూ సమన్వయంతో కూటమి అభ్యర్థులకు విజయాన్ని అందించండి' అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక 7, 8, 9, 73, 74 డివిజన్లలో కూటమి బలపరిచిన కార్పొరేటర్ అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నెహ్రూనగర్ ప్రాంతంలో ఎన్నడూలేని అభివృద్ధి చేసి చూపించామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలను కూటమికి మద్దతుగా నిలిచారని, ఇప్పుడు కూడా అదే ఆదరణ చూపించాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాజధాని ఎక్కడ అని గూగుల్ ని అడిగినా చెప్పలేని పరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలోనే గొప్ప రాజధానిగా అమరావతిని సీఎం చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. విజనరీ లీడర్ లో విజయాలు వెతుక్కుంటూ వస్తాయన్నారు. పోలవరం వంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామన్నారు. గుంటూరు నగరంలో శంకర్ విలాస్, నందివెలుగు బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టామని చెప్పారు. నెహ్రూనగర్ ప్రాంతంలో రై?ల్వే డ్రెయిన్ నిర్మాణం కారణంగా ఇల్లు కోల్పోయిన వారికి సహాయం అందించామని తెలిపారు. మరో వైపు తల్లికి వందనం, పింఛన్లు, రేషన్ కార్డులు, స్త్రీశక్తి, దీపం వంటి పథకాలతో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని చెప్పారు.
కార్పొరేటర్ అభ్యర్థులు అబ్దుల్ సలాం (బాషి), చిలకల ఝాన్సీరాణి, పోతురాజు సమత, అయిశెట్టి శ్రీను, గుడిపల్లి స్వాతిని గెలిపించాలని ప్రజలను కోరారు. మీరు వేసే ఓటు గుంటూరు నగరాభివృద్ధికి బాటగా మారుతుందని చెప్పారు.

# మంచి వైపు నిలబడండి ... ఓటర్లకు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపు

○ గుంటూరులో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

○ 72వ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్సీ



**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తమ విలువైన ఓటు వేసి మంచి వైపు నిలబడాలని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు.
శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి రాకతో శివనాగరాజు కాలనీ శివాలెత్తింది. ఆయన నిర్వహించిన ఎన్నికల ప్రచారంతో ఎన్టీఆర్ కాలనీ పులకించిపోయింది.
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని 72వ డివిజన్‌లో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు నేతృత్వంలో సాగిన ఈ పాదయాత్రలో... కార్పొరేటర్‌గా డాక్టర్ పరిశపోగు భరత్, సామాజిక సేవకురాలు తాడికొండ శ్రీదేవిని మేయర్‌గా గెలిపించాలని కోరుతూ ఆయన చేసిన ప్రచారానికి స్థానిక ఓటర్ల నుంచి విశేష స్పందన లభించింది. ప్రత్యేకించి పెద్ద సంఖ్యలో మహిళా ఓటర్లు ఎక్కడికక్కడ ఆయనకు ఎదురేగి మంగళ హారతులతో స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ఓవైపు పెరిగిన నిత్యావసరాల ధరలు, మరోవైపు దానికి అనుగుణంగా పెరగని జీతాలు, ఇంకోవైపు యువతను నిర్వీర్యం చేస్తున్న నిరుద్యోగం తదితర సమస్యలతో సామాన్యుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో వ్యతిరేకత పెల్లుబుకుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు లభిస్తున్న అపూర్వ ఆదరణే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బందా రవీంద్రనాథ్, అంగడి శ్రీనివాసరావు, బత్తుల దేవానంద్, మాజీ కార్పొరేటర్లు అంబేద్కర్, వంశీ, గనిక జాన్సీ, బొల్లా మేరి, బోసిపోగు దేవసహాయం, పోలేపల్లి కోటేశ్వరరావు, కడియం ఏసురత్నం, పులుగు చిరంజీవి రెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరెడ్డి రవీంద్రారెడ్డి, ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షుడు విక్టర్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆలా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయ ఖాతాలను పక్కాగా నిర్వహించాలి: కమిషనర్ మయూర్ అశోక్



**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల వ్యయ ఖాతాలను పక్కాగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్, అడిషనల్ ఎలక్షన్ అథారిటీ కె. మయూర్ అశోక్ స్పష్టం చేశారు. సోమవారం అభ్యర్థుల ఎన్నికల వ్యయాల నమోదుపై రిటర్నింగ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మార్గదర్శకాలు జారీ చేశారు.
ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం–1955, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ల (మేయర్ మరియు సభ్యుల ఎన్నికల నిర్వహణ) నియమావళి–2026 ప్రకారం నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచి ప్రతిరోజూ జరిగే ఎన్నికల వ్యయ వివరాలను నిబంధనల మేరకు నమోదు చేయాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు.
అభ్యర్థులు రోజువారీ ఖర్చుల వివరాలను సంబంధిత బిల్లులు, వోచర్లు, రసీదులతో కూడిన ప్రొఫార్మా–II, ప్రొఫార్మా–III రికార్డుల్లో నమోదు చేసి ప్రతి మూడు రోజులకు ఒకసారి పరిశీలనకు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. తొలి పరిశీలన ఈ నెల 27న, నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచి జరిగిన ప్రచార వ్యయానికి సంబంధించి నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండో పరిశీలన ఈ నెల 30న ఉదయం 10 గంటలకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జరుగుతుందని పేర్కొన్నారు.
అభ్యర్థులు లేదా వారి అధీకృత ఎన్నికల ఏజెంట్లు నిర్ణీత తేదీల్లో సమయానికి హాజరై ఖర్చుల సారాంశాలు, ఆధార పత్రాలను సమర్పించి తప్పనిసరిగా రసీదు పొందాలని మయూర్ అశోక్ సూచించారు. ఎన్నికల వ్యయ ఖాతాలు పూర్తిగా, ఖచ్చితంగా, వాస్తవికంగా ఉండాలని స్పష్టం చేశారు.
నిబంధనల ప్రకారం ఖాతాలు నిర్వహించడంలో లేదా నిర్ణీత గడువులోగా సమర్పించడంలో విఫలమైతే ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం––1955లోని సెక్షన్ 20–దీ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులందరూ ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

# కోవెలమూడి లక్ష్మీ అపర్ణకు బీసీల ఆశీస్సులు



○ బీసీల సంక్షేమం.. ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా!

○ బీసీ ఆత్మీయ సమ్మేళనంలో కూటమి మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ కోవెలమూడి

**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) ::** నగరంలోని శ్రీనివాసరావుపేటలో ఉన్న ఏ కన్వెన్షన్‌లో బీసీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా, గుంటూరు నగర ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి శ్రీమతి లక్ష్మీ అపర్ణ కోవెలమూడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకి, బీసీ వర్గాలకు మధ్య ఉన్న అనుబంధం ఈనాటిది కాదని, పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు కొండంత అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించడంలో కూటమి ముందుందని, కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతల్లోనూ తన నిబద్ధతను చాటుకుంటోందని అన్నారు. బీసీలకు 40 శాతం స్థానాలు కేటాయించి రాజకీయంగా వారిని ఉన్నత స్థానాల్లో నిలిపిన ఘనత కూటమిదేనని పేర్కొన్నారు.
నగర పాలక సంస్థ ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో విజయం సాధించిన అనంతరం బీసీ వర్గాల సంక్షేమానికి, వారి ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని లక్ష్మీ అపర్ణ హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని, ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా భరోసా ఇస్తున్నానని తెలిపారు. బీసీ సోదర సోదరీమణులందరూ తమ అమూల్యమైన ఓటును కూటమి మేయర్ అభ్యర్థిగా తనకు, కూటమి కార్పొరేటర్ అభ్యర్థులకు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.
**కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలి: బీసీ నాయకులు:** గుంటూరు నగర మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీమతి లక్ష్మీ అపర్ణ కోవెలమూడికి బీసీ సోదరులందరూ అండగా నిలవాలని బీసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన పార్టీలు ఎన్డీఏ కూటమిగా కలిసి ఎన్నికల బరిలో ఉన్నందున, కూటమి కార్పొరేటర్ అభ్యర్థులకు కూడా తమ అమూల్యమైన ఓటును వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు నగర అభివృద్ధికి కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, డాక్టర్ నిమ్మల శేషయ్య, జనసేన నాయకుడు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వరరావు, తాడిశెట్టి మురళి, బీసీ కార్పొరేటర్ అభ్యర్థులు పాల్గొన్నారు.
ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కాంత్ కుమార్, జనరల్ సెక్రటరీ అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవళ్ళ వెంకట్, సెక్రటరీ జనరల్ గూడూరు నాని, రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగుల శ్రీనివాస తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి



○ బీజేపీ ఏపీ కో-ఇన్‌చార్జ్ వనతి శ్రీనివాసన్

**విజయవాడ,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని బీజేపీ ఏపీ కో–ఇన్‌చార్జ్ వనతి శ్రీనివాసన్ పార్టీ శ్రేణులకు సూచించారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఆమె విజయవాడ పర్యటన బీజేపీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది.
విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్న వనతి శ్రీనివాసన్‌కు రాష్ట్ర పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ ఆమెకు స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల బలోపేతం, ఎన్నికల వ్యూహాలు, పార్టీ సంస్థాగత పటిష్టత తదితర అంశాలపై చర్చించారు. ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని వనతి శ్రీనివాసన్ సూచించారు.
ఆమెకు స్వాగతం పలికిన వారిలో బీజేపీ రెండు రాష్ట్రాల సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్, బీజేపీ హెడ్‌క్వార్టర్స్ ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మజ, కార్యాలయ కార్యదర్శి పవన్, మువ్వల వెంకట సుబ్బయ్య తదితరులు ఉన్నారు.

## బాణసంచా గోడౌన్, షాపు తనిఖీ



**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** దీపావళి పండుగ నేపథ్యంలో అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏటుకూరు రోడ్డులో ఉన్న హరిహర పుత్ర ఫైర్ క్రాకర్స్ గోడౌన్, షాపును గుంటూరు ఈస్ట్ డీఎస్పీ టి. సీతారాం, లాలాపేట సీఐ శివప్రసాద్ తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా గోడౌన్‌లో నిల్వ ఉన్న బాణసంచాను, స్టాక్ రిజిస్టర్‌ను పోలీసులు పరిశీలించారు. బాణసంచా నిల్వలు, విక్రయాల సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు.
అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, గోడౌన్‌లో బాణసంచా నిల్వ చేసే విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు. దీపావళి సందర్భంగా ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిబంధనలను ఉల్లంఘించకుండా నిర్వహణ చేపట్టాలని స్పష్టం చేశారు.

## 43వ డివిజన్‌లో గాయత్రి ముమ్మర ప్రచారం



○ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా: రంగావజ్ఝల గాయత్రి

**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో 43వ డివిజన్ టీడీపీ, జనసేన బలపరిచిన బీజేపీ అభ్యర్థి రంగావజ్ఝల గాయత్రి సోమవారం బ్రాడీపేటలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుని తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.
ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ తనకు కార్పొరేటర్‌గా అవకాశం కల్పిస్తే మరింత బాధ్యతతో పనిచేస్తూ డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వాటిని నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
నవంబర్ 1న జరిగే ఎన్నికల్లో తనకు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి మద్దతు ఇవ్వాలని గాయత్రి ఓటర్లను కోరారు. కార్పొరేటర్‌గా గెలిపిస్తే డివిజన్ ప్రజల తరఫున నగరపాలక సంస్థ కౌన్సిల్‌లో గళం వినిపిస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తానని తెలిపారు.
ప్రచారంలో ఓటర్ల నుంచి లభిస్తున్న స్పందన తనకు మరింత ఉత్సాహాన్నిస్తోందని గాయత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలపాటి రవికుమార్, హరిపావని, భూలక్ష్మి, పాటిబండ్ల నారాయణ భరద్వాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, ఈదర శ్రీనివాసరెడ్డి, వెలగలేటి గంగాధర్, లక్ష్మయ్య, చైతన్య, మోతె శేషగిరి, మైలవరపు ప్రవీణ్, దేశ సత్యనారాయణతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# తుపాను ప్రభావిత జిల్లాల్లో వైద్య శాఖ భారీ ఏర్పాట్లు

- వైద్య ఆరోగ్య శాఖ సర్వం సన్నద్ధం
- ప్రభావిత జిల్లాల్లో 6,431 అత్యవసర పడకలు..
- 630 వైద్య బృందాలు సిద్ధం
- ఇప్పటికే 1,075 మంది గర్భిణులు ఆసుపత్రులకు తరలింపు
- రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో 24 గంటలూ కమాండ్ కంట్రోల్ కేంద్రాల పర్యవేక్షణ
- జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీర పాండియన్



**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** తుపాను ప్రభావిత జిల్లాల్లో ప్రజలకు వైద్య సేవల్లో అంతరాయం కలగకుండా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఉప ఆరోగ్య కేంద్రాల నుంచి బోధనాసుపత్రుల వరకు 6,431 అత్యవసర పడకలు, 630 వైద్య బృందాలు, 254 అత్యవసర అంబులెన్సులు, 136 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు, 326 సంచార వైద్య వాహనాలను సిద్ధం చేసింది. రానున్న రెండు వారాల్లో ప్రసవం అయ్యే అవకాశం ఉన్న 2,632 మంది గర్భిణులను గుర్తించి, వారిలో 1,075 మందిని ఇప్పటికే ఆసుపత్రులకు తరలించింది. రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేసి, వైద్య సేవలు, మందుల నిల్వలు, విద్యుత్తు, తాగునీరు, పారిశుద్ధ్యం, అంటువ్యాధుల నివారణ చర్యలను 24 గంటలూ పర్యవేక్షిస్తోంది. వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీర పాండియన్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు సోమవారం సాయంత్రం ఉన్నతాధికారులు, జిల్లాల వైద్యాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**24 గంటలూ పర్యవేక్షణ:** రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రాల ద్వారా తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. 108, 102, 104 సేవలను సమన్వయం చేస్తూ, అత్యవసర మందులు, వైద్య బృందాలు, అంబులెన్సులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ప్రభావిత ప్రాంతాల్లో వైద్య అవసరాలను గుర్తించి, సత్వరం సేవలు అందించేందుకు అధికారులను అప్రమత్తం చేశారు. తుపాను ప్రభావిత జిల్లాల్లో ఉప ఆరోగ్య కేంద్రాల నుంచి బోధనాసుపత్రుల వరకు మొత్తం 6,991 ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలను అత్యవసర వైద్య సేవలకు సిద్ధం చేశారు. వీటిలో 6,431 అత్యవసర పడకలను అందుబాటులో ఉంచారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 1,087, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 1,399, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో 547, ప్రాంతీయ ఆసుపత్రుల్లో 342, జిల్లా ఆసుపత్రుల్లో 106, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల్లో 2,950 చొప్పున పడకలను సిద్ధం చేశారు. అన్ని ఆసుపత్రుల్లో అత్యవసర మందులను అందుబాటులో ఉంచారు. పాముకాటు విరుగుడు మందులు 13,101 సిద్ధం చేశారు.

**630 వైద్య బృందాలు.. 716 వాహనాలు:** అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు వెంటనే వైద్య సేవలు అందించేందుకు 630 వైద్య బృందాలను సిద్ధం చేశారు. 108 సేవలకు 254 అంబులెన్సులు, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలకు 136 వాహనాలు, 104 సేవలకు 326 సంచార వైద్య వాహనాలను అందుబాటులో ఉంచారు. గతంలో అవసరమైన ప్రాంతాలకు వైద్య బృందాలు, వాహనాలు త్వరగా చేరుకునేలా ఏర్పాట్లు చేశారు.

**గర్భిణుల తరలింపు:** రానున్న రెండు వారాల్లో ప్రసవం అయ్యే అవకాశం ఉన్న 2,632 మంది గర్భిణులను గుర్తించారు. వీరిలో 1,075 మందిని ఇప్పటికే ఆసుపత్రులకు తరలించారు. వారిలో 35 మందిని ప్రసవ నిరీక్షణ కేంద్రాల్లో, 231 మందిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, 117 మందిని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో, 155 మందిని ప్రాంతీయ ఆసుపత్రుల్లో, 79 మందిని జిల్లా ఆసుపత్రుల్లో, 190 మందిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల్లో చేర్చారు. మిగిలిన వారిని ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. ప్రసవ సమయంలో అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా, తల్లీబిడ్డలకు సకాలంలో వైద్యం అందేలా ఈ ముందస్తు ఏర్పాట్లు చేశారు.

**విద్యుత్తు, తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ:** ఆసుపత్రుల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయినా వైద్య సేవలకు అంతరాయం కలగకుండా జనరేటర్లు, ప్రత్యామ్నాయ విద్యుత్తు ఏర్పాట్లు సిద్ధం చేశారు. తాగునీరు కలుషితం కాకుండా నీటి వనరుల శుద్ధి, క్రిమిసంహారక చర్యలు చేపట్టారు. క్లోరిన్ మాత్రలను అందుబాటులో ఉంచారు. సురక్షిత తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, పురపాలక శాఖలతో కలిసి జిల్లా వైద్యాధికారులు పర్యవేక్షణ చేపట్టారు.

**అంటువ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు:** తుపాను అనంతరం కలుషిత నీరు, ఆహారం, దోమలు, ఇతర కీటకాల ద్వారా వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. అవసరమైన మందులు, వైద్య సామగ్రిని సిద్ధం చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో అంటువ్యాధుల పర్యవేక్షణ కేంద్రాలు 24 గంటలూ పనిచేసేలా ఏర్పాట్లు చేశారు.

**సమన్వయంతో పనిచేయాలి: వీర పాండియన్**

వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీర పాండియన్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు, ప్రజారోగ్య సంచాలకులు వెంకటరమణ, సంయుక్త సంచాలకులు అర్జున్‌రావు, వైద్య విద్య సంచాలకులు విష్ణువర్ధన్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ కార్యనిర్వాహణాధికారి పద్మావతి, ఆహార భద్రత సంచాలకులు అరుణ్ బాబు, ద్వితీయ వైద్య సేవల సంచాలకులు, జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, బోధనాసుపత్రుల సూపరింటెండెంట్లతో సోమవారం సాయంత్రం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను సంసిద్ధత, అత్యవసర వైద్య సేవలు, మందుల నిల్వలు, అంబులెన్సుల అందుబాటు, గర్భిణుల తరలింపు, విద్యుత్తు, తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లపై సమీక్షించారు. తుపాను పరిస్థితులను నిరంతరం గమనిస్తూ, ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## మంత్రి దుర్గేష్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం



- 'ఎక్సలెన్స్ ఇన్ టూరిజం లీడర్‌షిప్' అవార్డు ప్రదానం
- ఏపీకి 'అవార్డ్ ఆఫ్ మెరిట్-అవుట్‌స్టాండింగ్ టూరిజం స్టేట్ ఆఫ్ ఇండియా' పురస్కారం
- అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యం: కందుల దుర్గేష్

**అమరావతి/కలకత్తా,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. ట్రావెల్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (టీఏఏఐ) 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కలకత్తాలోని ది బెంగాల్ స్టేట్ రూమ్-ఐటీసీ రాయల్ బెంగాల్‌లో నిర్వహిస్తున్న 69వ ఇండియన్ ట్రావెల్ కాంగ్రెస్ వార్షిక సదస్సు, ప్రదర్శనలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక రంగంలో నాయకత్వానికి గుర్తింపుగా ఆయనకు 'ఎక్సలెన్స్ ఇన్ టూరిజం లీడర్‌షిప్' అవార్డును అందజేశారు.

అదే కార్యక్రమంలో పర్యాటక రంగంలో వినూత్న సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 'అవార్డ్ ఆఫ్ మెరిట్-అవుట్‌స్టాండింగ్ టూరిజం స్టేట్ ఆఫ్ ఇండియా' పురస్కారం లభించింది. రెండు ప్రతిష్టాత్మక అవార్డులను టీఏఏఐ నిర్వాహకుల నుంచి మంత్రి కందుల దుర్గేష్ స్వీకరించారు. రాష్ట్ర పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు పర్యాటక రంగంలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని అధికారులు పేర్కొన్నారు.

అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ టీఏఏఐ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ అవార్డులతో బాధ్యత మరింత పెరిగిందని, కొత్త ఉత్సాహంతో ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

వైవిధ్యభరితమైన ప్రకృతి, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, వారసత్వ పర్యాటక అనుభూతులను అందించే ఆంధ్రప్రదేశ్‌ను కొత్త కోణంలో ప్రపంచానికి పరిచయం చేయాలని ట్రావెల్ రంగ ప్రతినిధులకు మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి ఏపీ ప్రత్యేకతలను ప్రపంచానికి చాటాలని కోరారు. 75 ఏళ్లు పూర్తి చేసుకున్న టీఏఏఐకి అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశ పర్యాటక పటంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు మంత్రి కందుల దుర్గేష్ నిరంతరం కృషి చేస్తున్నారని టీఏఏఐ ప్రతినిధులు ప్రశంసించారు.

## డెక్కన్ టొబాకో కంపెనీ అధినేత షఫీ కుర్ రెహ్మాన్‌తో కోవెలమూడి నాని భేటీ



**గుంటూరు,అక్టోబరు 26 (జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు నగర కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో మాజీ మేయర్ కోవెలమూడి నాని డెక్కన్ టొబాకో కంపెనీ అధినేత షఫీ కుర్ రెహ్మాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణతో పాటు కూటమి కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా ఓటు వేసి, కూటమికి మెజారిటీ అందించాలని కోరారు.

## 1450 విద్యుత్ బస్సుల ప్రైవేటు టెండర్లు రద్దు చేయాలి

- లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలు
- ఏపీ పీటీడీ ఉద్యోగ సంఘాల జేఏసీ

**అమరావతి,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (పీటీడీ)లో 1450 విద్యుత్ బస్సులను ప్రైవేటు ఆపరేటర్ల ద్వారా నిర్వహించేందుకు జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు వై. శ్రీనివాసరావు, పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేశారు. టెండర్లను రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

సోమవారం నిర్వహించిన జేఏసీ రాష్ట్రస్థాయి నాయకుల గూగుల్ మీట్‌లో ఆర్టీసీ పరిరక్షణ, ఉద్యోగ భద్రత, యాజమాన్యం ఇచ్చిన హామీల అమలుపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 13న జారీ చేసిన టెండర్ల ద్వారా 29 డిపోలలో ప్రైవేటు ఆపరేటర్లకు విద్యుత్ బస్సుల నిర్వహణ బాధ్యతలు అప్పగించాలన్న నిర్ణయం ఆర్టీసీ భవిష్యత్తుతో పాటు ఉద్యోగుల ఉపాధి భద్రతకు విఘాతం కలిగించే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

**విద్యుత్ బస్సులకు వ్యతిరేకం కాదు.. ప్రైవేటు నిర్వహణకే వ్యతిరేకం**

ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఆర్టీసీనే విద్యుత్ బస్సులను కొనుగోలు చేసి, సొంత ఉద్యోగులతో నిర్వహించాలని జేఏసీ స్పష్టం చేసింది. సంస్థకు సొంత డిపోలు, అనుభవజ్ఞులైన డ్రైవర్లు, మెకానికల్ సిబ్బంది, సమర్థవంతమైన నిర్వహణ వ్యవస్థ ఉన్నప్పుడు ప్రైవేటు ఆపరేటర్లపై ఆధారపడాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించింది. ఆగస్టు 12న యాజమాన్యం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, స్త్రీశక్తి పథకంతో పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 4,000 కొత్త బస్సులు సమకూర్చాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు మూసివేసిన విద్యాధరపురం, గుంటూరు-2, నెల్లూరు-2, మంగళం డిపోలను పునఃప్రారంభించాలని కోరారు. ఆర్టీసీని బలోపేతం చేసే చర్యలు చేపట్టాల్సిన సమయంలో ప్రైవేటు ఆపరేటర్లకు నిర్వహణ బాధ్యతలు అప్పగించడం సరికాదని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.

**టెండర్లు రద్దు చేయకపోతే ఉద్యమం ఉధృతం**

యాజమాన్యం ఇప్పటికైనా మొండివైఖరిని విడనాడి ప్రైవేటు టెండర్లను రద్దు చేసి జేఏసీతో చర్చలు జరపాలని నాయకులు కోరారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని అన్ని డిపోలు, యూనిట్లలో ఉద్యోగులను చైతన్యపరిచి, దశలవారీగా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం ఉద్యోగులు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో జేఏసీ కో-కన్వీనర్లు పి.వి. రమణారెడ్డి, జి.వి. నరసయ్య, సి.హెచ్. సుందరయ్య, కట్టా సుబ్రహ్మణ్యం, ఎస్.వి. శేషగిరిరావు, వై.ఎస్. రావు, కె. సూర్యప్రకాశరావు, డి. మాలాద్రితో పాటు జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## త్వరలో సదరం స్లాటు బుకింగ్ ప్రారంభం

- 40వేల మందికి అవకాశం
- ఎన్నికల సంఘం నుంచి ప్రత్యేక అనుమతి
- దివ్యాంగులకు అనుకూలంగా బుకింగ్ విధానంలో 4 కీలక మార్పులు!
- ఏపీ సేవా సిటిజన్ పోర్టల్ ద్వారా కూడా నమోదుకు అవకాశం!

**అమరావతి,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** దివ్యాంగులకు ఉద్దేశించిన సదరం స్లాటు బుకింగ్ అవకాశాన్ని త్వరలో కల్పించబోతున్నారు. తుఫాను ప్రభావం ముగిసిన అనంతరం స్లాటు బుకింగ్కు అవకాశాన్ని కల్పించేందుకు వీలుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. బుకింగ్ కోసం రెండు నెలల వరకు గడువు ఇవ్వనున్నారు. ఆన్లైన్ ద్వారా సుమారు 40వేల మంది దివ్యాంగులకు స్లాటు బుకింగ్ సౌకర్యాన్ని కల్పించబోతున్నారు. వాట్సప్ మనమిత్ర, సచివాలయాల ద్వారా మాత్రమే కాకుండా. ఈ సారి అదనంగా ఏపీ సేవా సిటిజన్ పోర్టల్ ద్వారా కూడా బుకింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించబోతున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ స్లాటు బుకింగ్ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి అనుమతి పొందినట్లు వెల్లడించింది.

**6 నెలల వరకు రాకుండా ఉంటే..!:** స్లాటు బుకింగ్ విధానంలో ఈ సారి 4 కొత్త పద్ధతులను ప్రవేశ పెట్టబోతున్నారు.

1. స్లాటు బుక్ చేసుకుని వైద్య పరీక్షలకు ఆరు నెలల వరకు హాజరు కాకుంటే.. ఆటోమేటిగ్గా ఆన్లైన్లో సదరు వ్యక్తి వివరాలు కనిపించవు. వైద్య పరీక్షలు జరగవు. ప్రస్తుత విధానంలో కాలపరిమితి లేనందున అభ్యర్థులు చాలా ఆలస్యంగా ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు చేయించు కుంటున్నారు. దీనివల్ల ఒక్కోసారి కొత్తగా స్లాట్లు పొందిన వారు అవస్థలు పడుతున్నారు. 6 నెలల కాల పరిమితి విధానంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి మరింత వెసులుబాటు లభిస్తుంది. ఆలస్యంగా వచ్చే అభ్యర్థులు కూడా అప్రమత్తం అయ్యే అవకాశం ఉంది.
2. వాట్సాప్ మనమిత్ర, సచివాలయాల ద్వారా మాత్రమే కాకుండా.. ఈ సారి అదనంగా ఏపీ సేవా సిటిజన్ పోర్టల్ ద్వారా కూడా బుకింగ్ సౌకర్యాన్ని కల్పిస్తున్నారు.
3. స్లాటు బుకింగ్ తేదీకి అనుగుణంగా సదరు దివ్యాంగులు ఆసుపత్రులకు వెళ్లినప్పుడు అవసరమైన సమాచారాన్ని ఎక్కడ పొందాలన్న విషయంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ సారి కొత్తగా "సింగిల్ పాయింటు ఆఫ్ కంటాక్ట్" విధానంలో సంప్రదించాల్సిన ఉద్యోగి (హెల్ప్ డెస్క్ మాదిరిగా) వివరాలను ముందుగానే తెలియబరచనున్నారు.
4. దివ్యాంగత్వ ప్రమాణాలకు అర్హత సాధించని వ్యక్తులు కొత్తగా మళ్ళీ స్లాటు బుక్ చేసుకునేందుకు (అపీల్) మరింత వెసులుబాటు కల్పించారు. ప్రస్తుత విధానంలో పాత ఐడీ తొలగింపు కోసం గ్రీవెన్స్ పోర్టల్ లో ఎంట్రీ లేదా సదరు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. ఇకపై అలాకాకుండా బుకింగ్ సమయంలోనే ఓటీపీ విధానం ద్వారా యధావిధిగా స్లాటు బుక్ చేసుకోవచ్చు.

**ఈ ఏడాది ఇప్పటివరకు 1.11 లక్షల మందికి వైద్య పరీక్షలు:** ఈ ఏడాది ఇప్పటి వరకు 1,38,612 మందికి స్లాటు బుకింగ్ సౌకర్యాన్ని కల్పించగా 1,28,410 మంది సద్వినియోగం చేసుకున్నారు. వీరిలో 1,11,163 మంది వైద్య పరీక్షలకు హాజరయ్యారు. మిగిలిన వారు వైద్య పరీక్షలకు హాజరు కాలేదు. దీనివల్ల తలెత్తే సమస్యలను అధిగమించేందుకు ఆరు నెలల కాల పరిమితిని నిర్దేశించారు.

## తుపాను కారణంగా ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఇంటర్న్‌షిప్ కౌన్సెలింగ్ వాయిదా

**విజయవాడ,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విజయవాడలో అక్టోబర్ 27, 28 తేదీలలో నిర్వహించాల్సిన లిఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ విద్యార్థుల ఇంటర్న్‌షిప్ కేటాయింపు కౌన్సెలింగ్‌ను తుపాను ప్రభావం దృష్ట్యా వాయిదా వేస్తున్నట్లులి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ గార్లపాటి నంద కిషోర్ తెలిపారు.

తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విజయవాడకు ప్రయాణించాల్సిన ఎఫ్ఎంజీ విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందులను, ప్రయాణ సమయంలో వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇంటర్న్‌షిప్ కేటాయింపు కౌన్సెలింగ్‌ను వాయిదా వేసినట్లు వెల్లడించారు. వాయిదా పడిన ఇంటర్న్‌షిప్ కేటాయింపు కౌన్సెలింగ్‌కు సంబంధించిన తదుపరి తేదీలను త్వరలో అధికారికంగా ప్రకటిస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి, కొత్త తేదీలకు సంబంధించిన అధికారిక ప్రకటన కోసం వేచి ఉండాలని సూచించారు.

## ఓటుతో ఆశీర్వదించండి.. అభివృద్ధికి బాటలు వేయండి!



**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి శ్రీమతి కోవెలమూడి లక్ష్మీ అపర్ణకు మద్దతుగా నగరంలో ఆత్మీయ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గుంటూరులోని వికాస్ నగర్‌లో ఆడిటర్ జీవీఆర్ (వెంకటేశ్వరరావు) నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో లక్ష్మీ అపర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సమావేశానికి హాజరైన ప్రముఖులు, స్థానికులతో ఆత్మీయంగా ముచ్చటించారు. గుంటూరు నగరాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. నగర ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు తనకు అవకాశం కల్పించాలని కోరారు.

నవంబర్ 1న జరిగే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును వేసి, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని లక్ష్మీ అపర్ణ విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీర్వాదంతో గుంటూరు నగర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాననే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పున్నారావు తిరుపతయ్య, శ్రీనివాస్ రాధాకృష్ణమూర్తి, సురేష్ కిరణ్ కుమార్ రెడ్డి, 56వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి వేములపల్లి శ్రీరాం ప్రసాద్ (బుజ్జి), ఆడిటర్ జీవీఆర్, చందు సాంబశివరావు, ఉగిరాల సీతారామయ్య, మాదాల చైతన్య, చుక్కపల్లి రమేష్, బీజేపీ నాయకుడు పద్మనాభం, డొక్కా మాణిక్య వరప్రసాద్, షేక్ సైదా, బండారు ప్రసాద్. నిమ్మల శేషయ్య , కార్పొరేటర్ అభ్యర్థి తాడిశెట్టి ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## వివిఐటియూలో ఘనంగా ప్రారంభమైన 'ప్రయుక్తి 2K26'



**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు, అక్టోబర్ 26: వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (వివిఐటియూ) సివిల్ ఇంజనీరింగ్ విభాగం, 'నిర్మాణ ద్రష్ట' స్టూడెంట్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం 'ప్రయుక్తి 2ఖ26' సోమవారం క్యాంపస్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయ ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పివిఎస్ స్ట్రక్టెక్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంజనీర్ పి. విష్ణు సాయి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ రంగంలో నిర్మాణం, స్ట్రక్చరల్ డిజైనింగ్, జియోటెక్నికల్, ఎన్విరాన్‌మెంటల్, ట్రాన్స్‌పోర్టేషన్ తదితర విభాగాల్లో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా ప్రత్యేక విభాగాన్ని ఎంచుకుని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతో పాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

నిరంతర సాధన, నాణ్యతా ప్రమాణాల పాటింపుతోనే సివిల్ ఇంజనీరింగ్ రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విష్ణు సాయి పేర్కొన్నారు. ఫెస్ట్‌లో భాగంగా తొలిరోజు విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పరీక్షించే 'క్యాడ్ వర్స్', 'స్ట్రెంత్ ఆఫ్ స్పాన్' పోటీలను నిర్వహించారు. రెండో రోజు 'ట్రెజర్ హంట్', 'క్విజ్-ఓ-మేనియా', 'ఐరన్ జెయింట్స్ ఎక్స్‌పో' తదితర సాంకేతిక, సృజనాత్మక పోటీలు నిర్వహించనున్నారు.

వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

కార్యక్రమంలో వివిఐటియూ రిజిస్ట్రార్ డాక్టర్ వై. మల్లికార్జున రెడ్డి, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సయ్యద్ ఫరూక్ అహ్మద్, కన్వీనర్ డి. జయకృష్ణ, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్మీ అపర్ణకు మద్దతుగా కూటమి శంఖారావం!

- గుంటూరు అభివృద్ధే లక్ష్యం.. లక్ష్మీ అపర్ణకు మద్దతుగా కూటమి నేతల పిలుపు
- కూటమి మేయర్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి
- బహిరంగ సభలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే రామాంజనేయులు



**గుంటూరు,అక్టోబరు 26(జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు నగర సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి సమన్వయంతో ముందుకు సాగుతోందని నాయకులు తెలిపారు. రాబోయే గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కేంద్ర మంత్రి, ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు పిలుపునిచ్చారు.

గుంటూరులోని స్వర్ణభారతి నగర్ పరిసర ప్రాంతంలో నిర్వహించిన బహిరంగ సభలో నాయకులు నగర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, గురించి వివరించారు.

మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గుంటూరు ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని, నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నగర అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం తన ప్రాధాన్య అంశాలని తెలిపారు.

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గుంటూరు నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నగరంలోని సమస్యలను పరిష్కరించడంతో పాటు రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు.

ప్రత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు మాట్లాడుతూ.. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి డివిజన్‌లో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడమే కూటమి లక్ష్యమని తెలిపారు. లక్ష్మీ అపర్ణతో పాటు కూటమి కార్పొరేటర్ అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సభలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 52వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి పంచుమర్తి నాగమణి, 63వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బెత్తం సారి. మాజీ కార్పొరేటర్ బొడ్డుపల్లి స్మితా పద్మజ. కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Owned, Edited & Published by D.Ajay. Published from 126-352, 4Th Lane, Kodandarama Nagar, Gorlavaripalem Road, Gorantla, Guntur-522034 (A.P).
Printed by C.Sridhar Reddy at Teja Cards and Stationery, Shop no.1, 22-11-170, T.V Street, Lalapet,Guntur-522003(A.P.). Editor : D.Ajay. Phones: 7661805968, 9966319999. Email: dasariajjay@gmail.com